PRGI REGD No.: TGTEL/26/A4986

# ప్రభాత కిరణమ్

సత్యానికి వారధి

అమరావతి | సంపుటి : 01 | సంచిక : 022 | గురువారం | 16-07-2026 | పేజీలు : 08 | వెల: రూ.4/- www.prabhathakiranam.com

Amaravathi | Volume : 01 | Issue : 022 | Thursday | 16-07-2026 | Pages: 08 | Price : Rs.4/- Circulated to Telangana | Published from Medchal Malkajgiri

## అమెరికాలో ఇక నో టైమ్ చేంజ్



◆ దిగువ సభ కీలక బిల్లు ఆమోదం!
◆ ఏడాదికి రెండుసార్లు గడియారాల మార్పుకు గుడ్‌బై?

7లో..

అమెరికాలో ప్రతి ఏడాది రెండుసార్లు గడియారాల సమయాన్ని మార్చే విధానానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డేలైట్ సేవింగ్ టైమ్‌ను శాశ్వతంగా అమలు చేయాలని ప్రతిపాదించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభ భారీ మెజారిటీతో ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 308 మంది సభ్యులు ఓటు వేయగా, 117 మంది వ్యతిరేకించారు. ఈ నిర్ణయానికి వైట్ హౌస్ కూడా మద్దతు ప్రకటించింది. ఇప్పుడు ఈ బిల్లు సెనేట్ ఆమోదం పొందితేనే చట్టంగా అమల్లోకి వస్తుంది.

### ఏడాదికి రెండుసార్లు గడియారం మార్పు ఇక చరిత్రేనా?

**అమెరికా నిర్ణయం వెనుక అసలు కారణమిదే!**

అమెరికాలో ప్రతి ఏడాది రెండుసార్లు గడియారాల సమయాన్ని మార్చే విధానానికి ముగింపు పలికే దిశగా కీలక అడుగు పడింది. 'సన్‌షైన్ ప్రొటెక్షన్ యాక్ట్'కు అమెరికా ప్రతినిధుల సభ 308117 ఓట్ల తేడాతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ఇప్పుడు సెనేట్ ముందుకు వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం లభిస్తే అధ్యక్షుడి సంతకం తర్వాత చట్టంగా అమల్లోకి వస్తుంది. దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న గడియారాల మార్పు విధానానికి తెరపడే అవకాశం ఏర్పడింది.

## భారత్ యూ-కే కొత్త ఒప్పందం



• పాత ఉద్యోగులకు వర్తించదు
• జూలై 15 నుంచి అమలు • కొత్తగా వెళ్లేవారికే లాభం

భారత్-యూకే సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం... సీఈటీఏలో భాగమైన డబుల్ కాంట్రిబ్యూషన్స్ కన్వెన్షన్... డీసీసీ జూలై 15 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ ఒప్పందం ప్రకారం భారత్ నుంచి యూకేకు తాత్కాలికంగా వెళ్లే ఉద్యోగులు సామాజిక భద్రత చందాలను రెండు దేశాల్లో విడివిడిగా చెల్లించాల్సిన అవసరం ఉండదు. గతంలో 12 నెలల వరకు ఉన్న మినహాయింపును ఇప్పుడు 60 నెలలకు పెంచారు. దీంతో ఐదేళ్లలోపు యూకేలో పనిచేసే ఉద్యోగులు భారత్‌లోనే సామాజిక భద్రత చెల్లింపులు కొనసాగిస్తే సరిపోతుంది. ఈ ప్రయోజనం పొందాలంటే ఈపీఎఫ్‌వో నుంచి సర్టిఫికేట్ ఆఫ్ కవరేజ్ తప్పనిసరిగా పొందాల్సి ఉంటుంది. (వివరాలు 4లో..)

## నదుల అనుసంధానంతోనే కరువు నివారణ





» పెన్నావంశధార నదుల అనుసంధానమే లక్ష్యం
» పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం
» కరువు నిర్మూలనకు నదుల అనుసంధానమే మార్గం
» కృష్ణా`గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి
» మార్చి 2027 నాటికి పోలవరం జాతికి అంకితం
» నదుల అనుసంధానమే పరిష్కారమన్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం నదుల అనుసంధానమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెన్నా-వంశధార నదుల అనుసంధానం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. గంగా-కావేరి నదుల అనుసంధానం సాధ్యమైతే దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని అభిప్రాయపడ్డారు. గత రెండేళ్లలోనే సాగునీటి ప్రాజెక్టులపై రూ.24 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

**కృష్ణా–గోదావరి సంగమంలో జలహారతి**

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమంలో జరిగిన జలహారతి కార్యక్రమంలో చంద్రబాబు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. నదీజలాలకు పూలమాలలు, వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ఈ నెలలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు జలహారతి, సెప్టెంబర్ 1న వెలిగొండ ఫేజ్ 1 ప్రారంభం ఉంటాయని వెల్లడించారు. (వివరాలు 2లో..)

## 100 శాతం టారిఫ్స్ ముప్పు



**ఇండియాకు అమెరికా ఝలక్**

**భారత్‌పై యూఎస్ సెనేటర్ల కొత్త బిల్లు!**

**రష్యా చమురు కొంటే ఇక అంతే సంగతులు**

అమెరికా తాజాగా తీసుకొచ్చిన 100 శాతం టారిఫ్‌ల బిల్లు భారత్‌పై మరోసారి ఒత్తిడి రాజకీయాలకు తెరలేపిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తన జాతీయ ప్రయోజనాలనుకాపాడుకునేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం వెనుక వ్యూహాత్మక ఉద్దేశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రష్యా నుంచి సహజ వాయువు కొనుగోలు చేస్తున్న కొన్ని యూరప్ దేశాలకు మినహాయింపులు ఇవ్వడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శకులు అంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై ప్రభావం పడే అవకాశముండటంతో పాటు, ఇంధన భద్రత విషయంలో న్యూఢిల్లీపైఒత్తిడి పెంచేప్రయత్నంగా కూడా పలువురు విశ్లేషకులు దీన్ని చూస్తున్నారు. (వివరాలు 7లో..)


## ప్రపంచ నగరమే లక్ష్యం



• ప్రజా రాజధానిగా అమరావతి • ఆర్థిక హబ్‌గా కొత్త మాస్టర్ ప్లాన్

రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి స్థిరపడేలా అమరావతి అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా ఉపాధి, పెట్టుబడులు, జీవన ప్రమాణాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. అమరావతి-2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్, రెండో విడత ల్యాండ్ పూలింగ్ స్కీమ్ రూపకల్పనపై సింగపూర్ ప్రతినిధులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి ప్రాంతానికి సమాన అవకాశాలు కల్పించే నగర నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. (వివరాలు 2లో..)

## నకిలీ వెబ్‌సైట్ల మోసం



• టీటీడీ కీలక హెచ్చరిక • అధికారిక పోర్టల్‌నే నమ్మండి

• మధ్యవర్తుల చేతిలో మోసపోవద్దు

తిరుమల శ్రీవారి దర్శనం, వసతి గదులు, ఆర్జిత సేవల బుకింగ్‌ల కోసం భక్తులు తప్పనిసరిగా టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించాలని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సూచించారు. సోషల్ మీడియా వేదికలు, అనధికారిక వెబ్‌సైట్లు, మధ్యవర్తులు చెప్పే తప్పుడు సమాచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నకిలీ పోర్టల్‌ల ద్వారా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు. (వివరాలు 2లో..)

## పీవోకేలో ప్రజా ఆగ్రహం



• ఇప్పడైనా ఆలోచించండి
• పాకిస్తాన్ అసలు రంగు చూడండి
• ప్రపంచ దేశాలకు భారత్ విజ్ఞప్తి
• ఆందోళనలపై భారత్ విమర్శలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్... పీవోకేలో ప్రజా ఆందోళనలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ... జేఏఏసీ ఇచ్చిన లాంగ్ మార్చ్ పిలుపుకు ముందు పలు జిల్లాల్లో నిరసనలు జరిగాయి. గత నెల నుంచి వివిధ సమస్యలపై ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. తాజాగా సుధ్నోటి, మతియాల్ మేరా ప్రాంతాల్లో జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడినట్లు, ప్రాణనష్టం కూడా సంభవించినట్లు భారత వర్గాలు పేర్కొన్నాయి. (వివరాలు 7లో..)

### అసలు ఎలా మొదలైంది?


» పీవోకేలో ప్రజా తిరుగుబాటు
» ఆర్థిక సమస్యలతో ఉద్యమం
» రాజకీయ హక్కులే లక్ష్యం


పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్... పీవోకేలో గత కొంతకాలంగా ప్రజా ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. 2023లో ఏర్పడిన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ... జేఏఏసీ ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తోంది. విద్యుత్ చార్జీల పెంపు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఆర్థిక ఇబ్బందులకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలు ఇప్పుడు రాజకీయ హక్కుల కోసం జరిగే పెద్ద ఉద్యమంగా మారాయి. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని జేఏఏసీ ఆరోపిస్తోంది.

**• జేఏఏసీ ప్రధాన డిమాండ్లు**

జేఏఏసీ మొత్తం 38 డిమాండ్లతో ఉద్యమాన్ని కొనసాగిస్తోంది. మంగ్లా డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను తక్కువ ధరకు అందించాలని కోరుతోంది. గోధుమ పిండి సబ్సిడీ అమలు చేయాలని డిమాండ్ చేస్తోంది. పీవోకే అసెంబ్లీలో శరణార్థుల కోసం కేటాయించిన 12 రిజర్వ్ స్థానాలను రద్దు చేయాలని పట్టుబడుతోంది. ఈ డిమాండ్ ప్రస్తుతం ఉద్యమానికి ప్రధాన కారణంగా మారింది. (వివరాలు 7లో..)

## హైకోర్టు కీలక ఆదేశాలు





◆ సాయికృష్ణ కేసులో ట్విస్ట్
◆ పిటిషన్ ఉపసంహరణపై ప్రశ్నలు
◆ పోరాటం కొనసాగుతుందన్న పిన్ని

సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి అనూహ్యంగా ఉపసంహరించుకోవడంతో ఏపీ హైకోర్టు వివరణ కోరింది. మొదట సీబీఐ విచారణ ఎందుకు కోరారో, ఇప్పుడు ఎందుకు వెనక్కి తీసుకుంటున్నారో పూర్తి వివరాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. (వివరాలు 2లో..)

## జగన్‌ది హిట్ అండ్ రన్ పార్టీ




2లో..

**దేశంలో పెట్టుబడుల్లో పావు వంతు మనకే**

**త్వరగా అనుమతులు ఇవ్వడం వల్లే పెట్టుబడులు**

**దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ**

**శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్**

రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను వేగంగా మంజూరు చేయడం వల్లే భారీ పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 % ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని చెప్పారు. పొరుగు రాష్ట్రాలతో పోటీ పడుతూ కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని వెల్లడించారు. వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలం చిన్నకొమెర్లలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. దాల్మియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పునీత్ దాల్మియాతో కలిసి భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

## వీడ్కోలులో వైసీపీ పాలిటిక్స్

**ముద్రగడ అంత్యక్రియల్లో రాజకీయ రగడ!**

విషాద వేళలో కూడా వైసీపీ రాజకీయాలకు తెరలేపిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించిందని ప్రత్యర్థి వర్గాలు విమర్శిస్తున్నాయి. చివరి వీడ్కోలు కూడా వివాదాలకు వేదిక కావడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. తండ్రిని చివరిసారి చూసేందుకు వచ్చిన ఆయన కుమార్తెకు ఇబ్బందులు ఎదురయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. (4లో..)



## ఆక్వాపై సిండికేట్ పంజా

◆ భీమవరంలో ఆక్వా రైతుల గళం
◆ రైతులను ముంచేస్తోన్న ప్రభుత్వం
◆ పోరాటమే మార్గమన్న వైఎస్ జగన్



ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆక్వా రైతులు నిర్వహించిన ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. (వివరాలు 2లో..)

# ఆక్వాపై సిండికేట్ పంజా

- భీమవరంలో ఆక్వా రైతుల గళం
- రైతులను ముంచేస్తోన్న ప్రభుత్వం
- పోరాటమే మార్గమన్న వైఎస్ జగన్



ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఆక్వా రైతులు నిర్వహించిన ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు.

### సిండికేట్ ఆధిపత్యమే సంక్షోభానికి కారణమా?

విత్తనం నుంచి దాణా వరకు, ప్రాసెసింగ్ నుంచి మార్కెటింగ్ వరకు మొత్తం ఆక్వా రంగాన్ని ఒక సిండికేట్ నియంత్రిస్తోందని జగన్ ఆరోపించారు. ప్రస్తుతం రొయ్యల ఉత్పత్తి వ్యయం కిలోకు సుమారు ₹275 ఉండగా, రైతులకు గరిష్ఠంగా ₹230 మాత్రమే లభిస్తోందని చెప్పారు. ఉత్పత్తి వ్యయంలో దాణా ఖర్చే దాదాపు 60 శాతం ఉంటుందని వివరించారు. నాలుగు నెలల వ్యవధిలో రైతుల అభిప్రాయం తీసుకోకుండా దాణా ధరలను రెండుసార్లు పెంచారని విమర్శించారు. ఏపీఎస్‌ఏడీఏ బలహీనపడటంతో కంపెనీల ఇష్టారాజ్యానికి అవకాశం కలిగిందని పేర్కొన్నారు.

### ప్రభుత్వ హామీలపై ప్రశ్నల వర్షం

2019 నుంచి 2024 మధ్య రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రంగానికి ₹3,306 కోట్ల విద్యుత్ సబ్సిడీ ఇచ్చిందని జగన్ గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్త విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసిన దాదాపు 12 వేల మంది రైతుల ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. మూడు దశల విద్యుత్‌కు బదులుగా ఒకే దశ విద్యుత్ సరఫరా చేస్తున్నారని విమర్శించారు. నరసాపురంలోని రాష్ట్ర ఆక్వాకల్చర్ విశ్వవిద్యాలయాన్ని మూసివేశారని కూడా ఆరోపించారు.

### సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయి?

ఆక్వా రంగానికి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలు ఎక్కడ జరిగిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడైనా 5 వేల టన్నుల సామర్థ్యంతో కోల్డ్ స్టోరేజ్ నిర్మించారా అని నిలదీశారు. ఆక్వా జోన్ వెలుపల ఉన్న రైతులకు విద్యుత్ సబ్సిడీ అందుతోందా అని ప్రశ్నించారు. ఏరేటర్ల కొనుగోలుకు సబ్సిడీ ఇచ్చారా అని అడిగారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు.

### లక్షల కుటుంబాల జీవనోపాధిపై ప్రభావం

2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో ఉత్తమ సముద్ర రాష్ట్ర అవార్డు సాధించిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు సంక్షోభంలో చిక్కుకుందని జగన్ పేర్కొన్నారు. 202324లో రాష్ట్రంలో 51 లక్షల టన్నుల ఆక్వా, సముద్ర ఉత్పత్తి నమోదైందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల వల్ల సుమారు 15 లక్షల మంది జీవనోపాధి ప్రమాదంలో పడిందని చెప్పారు. దాదాపు 1.5 లక్షల మంది ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో ఐదు లక్షల ఎకరాలకు పైగా ఆక్వా సాగు విస్తరించి ఉందని తెలిపారు.

### రొయ్యలు రోడ్డుపై పారబోసి నిరసన

జగన్ సభకు ముందు భీమవరం శివారులో ఆక్వా రైతులు వినూత్న నిరసన చేపట్టారు. రొయ్యలను రోడ్డుపై పారబోసి తగులబెట్టి తమ ఆవేదన వ్యక్తం చేశారు. దాణా ధరలు, ఇతర ఉత్పత్తి వ్యయాలు భారీగా పెరగడం వల్ల సాగు చేయడం కష్టంగా మారిందని రైతులు వాపోయారు. కృష్ణా, గోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వంపై తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# జగన్‌ది హిట్ అండ్ రన్ పార్టీ

- దేశంలో పెట్టుబడుల్లో పావు వంతు మనకే
- త్వరగా అనుమతులు ఇవ్వడం వల్లే పెట్టుబడులు
- దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ
- శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్




రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను వేగంగా మంజూరు చేయడం వల్లే భారీ పెట్టుబడులు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. దేశానికి వచ్చే మొత్తం పెట్టుబడుల్లో 25 % ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని చెప్పారు. పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతూ కొత్త పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని వెల్లడించారు. వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలం చిన్నకొమెర్లలో దాల్మియా సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. దాల్మియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో పునీత్ దాల్మియాతో కలిసి భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

### రూ.3,100 కోట్ల విస్తరణ

దాల్మియా గ్రూప్ సిమెంట్ రంగంలో బలమైన సంస్థగా ఎదిగిందని లోకేశ్ అన్నారు. రూ.3,100 కోట్లతో చేపడుతున్న ప్లాంట్ విస్తరణ వల్ల మరో 700 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ దెబ్బతిందని ఆరోపించారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి బాటలోకి తీసుకురావడానికి రెండేళ్లుగా నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.

### జగన్‌పై తీవ్ర విమర్శలు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు చేశారు. జగన్ పార్టీ హిట్ అండ్ రన్ పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. పలు సంఘటనలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించారు. బ్రాహ్మణీ స్టీల్స్‌కు అప్పట్లో ఎకరాకు రూ.19 వేల చొప్పున 11 వేల ఎకరాలు కేటాయించారని చెప్పారు. ఆ వ్యవహారంలో లబ్ధి కొందరికే దక్కిందని ఆరోపించారు. చట్టపరమైన ప్రక్రియ ప్రకారం ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటున్నామని వెల్లడించారు.

### ప్రభుత్వ పనితీరుపై వివరణ

గత ఐదేళ్ల పాలనలో ఉద్యోగాల కల్పన, సంక్షేమం విషయంలో ఆశించిన ఫలితాలు కనిపించలేదని లోకేశ్ విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు జరగలేదని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని చెప్పారు. త్వరలో మరిన్ని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని వెల్లడించారు. ఇటీవల ప్రమాదంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి కల్పన, పెట్టుబడుల ఆకర్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం: ఎమ్మెల్యే వేగుళ్ల

### పాడి, మత్స్య రంగాలపై సమీక్ష

రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖల పనితీరు, బడ్జెట్ నిధుల వినియోగంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఆయా శాఖలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాధించిన పురోగతి, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై అధికారులు సమర్పించిన నివేదికలను కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండటంతో పాటు ప్రభుత్వ పథకాల ఫలాలు వేగంగా లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య రంగాలు కీలకమని వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. రైతులు, మత్స్యకారుల జీవనోపాధికి ఈ రంగాలు వెన్నెముకగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యటిస్తూ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. మత్స్యకారులకు అందాల్సిన సబ్సిడీలు, ప్రమాద బీమా వంటి ప్రయోజనాలు ఆలస్యం లేకుండా ఖాతాల్లో జమవుతున్నాయా అనే అంశంపై కూడా అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# నదుల అనుసంధానంతోనే కరువు నివారణ

- పెన్నా`వంశధార నదుల అనుసంధానమే లక్ష్యం
- పట్టిసీమతో గోదావరి తరలింపు చేపట్టి చూపాం
- కరువు నిర్మూలనకు నదుల అనుసంధానమే మార్గం
- కృష్ణా`గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి
- మార్చి 2027 నాటికి పోలవరం జాతికి అంకితం
- నదుల అనుసంధానమే పరిష్కారమన్న సీఎం చంద్రబాబు



రాష్ట్రంలో కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం నదుల అనుసంధానమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెన్నా-వంశధార నదుల అనుసంధానం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటించారు. గంగా-కావేరి నదుల అనుసంధానం సాధ్యమైతే దేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని అభిప్రాయపడ్డారు. గత రెండేళ్లలోనే సాగునీటి ప్రాజెక్టులపై రూ.24 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

### కృష్ణా–గోదావరి సంగమంలో జలహారతి

ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని కృష్ణా-గోదావరి పవిత్ర సంగమంలో జరిగిన జలహారతి కార్యక్రమంలో చంద్రబాబు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. నదీజలాలకు పూలమాలలు, వస్త్రాలు, పసుపు, కుంకుమ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్చి 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణకు ఈ నెలలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. ఆగస్టు 14న అనకాపల్లిలో గోదావరి జలాలకు జలహారతి, సెప్టెంబర్ 1న వెలిగొండ ఫేజ్ 1 ప్రారంభం ఉంటాయని వెల్లడించారు.

### పట్టిసీమపై విమర్శలకు ఘాటు సమాధానం

పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తీవ్ర విమర్శలు ఎదురైనా వెనక్కి తగ్గలేదని చంద్రబాబు గుర్తు చేశారు. రూ.1,300 కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి నుంచి కృష్ణాకు 450 టీఎంసీల నీటిని తరలించామని చెప్పారు. ఆ నిర్ణయం వల్లే కృష్ణా డెల్టా కాపాడబడిందని వివరించారు. ఒకప్పుడు కరవుతో ఇబ్బందులు పడిన ప్రాంతాలు ఇప్పుడు ఉద్యానవన పంటల కేంద్రాలుగా మారాయని చెప్పారు. నీరు ఉంటేనే పరిశ్రమలు వస్తాయని, ఉపాధి పెరుగుతుందని పేర్కొన్నారు.

### కేఎల్ రావు దార్శనికతకు నివాళి

ప్రముఖ ఇంజినీర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా ఆయన సేవలను చంద్రబాబు కొనియాడారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి భారీ ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు. ముగ్గురు ప్రధానుల వద్ద పనిచేసిన అరుదైన జలవనరుల నిపుణుడిగా కేఎల్ రావు నిలిచారని గుర్తుచేశారు. ఈజిప్ట్, సూడాన్ వంటి దేశాల్లో ఐక్యరాజ్య సమితి తరఫున సేవలు అందించారని వివరించారు. ప్రతి గ్రామానికి ఆయన స్ఫూర్తిని తీసుకెళ్లే కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతోందన్నారు.

### అమరావతి అభివృద్ధిపై స్పష్టత

అమరావతి నిర్మాణంపై జరుగుతున్న విమర్శలను చంద్రబాబు తప్పుబట్టారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి కలిసే అమరావతి ప్రాంతమని చెప్పారు. 99 శాతానికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని గుర్తుచేశారు. ఆగస్టు 15 నాటికి సీడ్ యాక్సిస్ రోడ్డు పూర్తవుతుందని తెలిపారు. ఆ రహదారిలో ప్రయాణిస్తే అమరావతి ప్రణాళిక ప్రత్యేకత అందరికీ అర్థమవుతుందని అన్నారు. అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టించడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదని వ్యాఖ్యానించారు.

### గంగా–కావేరి అనుసంధానమే భవిష్యత్ దిశ

దేశ భవిష్యత్తు కోసం గంగా-కావేరి నదుల అనుసంధానం అత్యంత అవసరమని చంద్రబాబు అన్నారు. గోదావరి నుంచి ప్రతి ఏడాది వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని గుర్తు చేశారు. ఆ నీటిని వినియోగంలోకి తీసుకొస్తే వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలకు అపార ప్రయోజనం ఉంటుందని చెప్పారు. రాయలసీమ ఎడారిగా మారకుండా జలవనరుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. నదుల అనుసంధానం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా కొత్త బలం లభిస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ప్రపంచ నగరమే లక్ష్యం

- ప్రజా రాజధానిగా అమరావతి
- ఆర్థిక హబ్‌గా కొత్త మాస్టర్ ప్లాన్



రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు వచ్చి స్థిరపడేలా అమరావతి అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాజధాని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా ఉపాధి, పెట్టుబడులు, జీవన ప్రమాణాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. అమరావతి-2.0 ఇంటిగ్రేటెడ్ మాస్టర్ ప్లాన్, రెండో విడత ల్యాండ్ పూలింగ్ స్కీమ్ రూపకల్పనపై సింగపూర్ ప్రతినిధులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి ప్రాంతానికి సమాన అవకాశాలు కల్పించే నగర నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

### సింగపూర్ నమూనాతో నగర నిర్మాణం

సింగపూర్ ప్రతినిధులు అమరావతి ప్రాజెక్టు అమలు విధానం, దశలవారీ కార్యాచరణ, ఏరియా ప్లాన్, మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి నమూనాలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నగరాన్ని తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రవాణా, నివాస ప్రాంతాలు, వాణిజ్య కేంద్రాలు, పారిశ్రామిక అవకాశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు వివరించారు.

### ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువు

అమరావతి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ప్రధాన కేంద్రంగా ఎదగాలని చంద్రబాబు సూచించారు. భారీ స్థాయిలో ఉద్యోగాలు సృష్టించే పరిశ్రమలు, సేవారంగ సంస్థలు, సాంకేతిక కేంద్రాలు ఏర్పడేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించే నగరంగా అమరావతిని తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. గ్లోబల్ బెంచ్‌మార్క్ ప్రమాణాలను అందుకునేలా ప్రతి ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

### రహదారులు, జలవనరులతో బలమైన పునాది

ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణం పూర్తయితే అమరావతి అంతర్జాతీయ స్థాయి నగరంగా మారుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా నదికి మళ్లించడం వల్ల రాజధాని ప్రాంతానికి నీటి కొరత రాలేదన్నారు. భవిష్యత్ అవసరాలకు తగిన జలవనరులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ముందుగానే చర్యలు తీసుకుందని వివరించారు.

### గ్రీన్ సిటీగా అమరావతి

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ బిల్డింగ్ విధానాలను అమలు చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. క్రియేటివ్ సిటీ భావనతో ఆధునిక నగర నిర్మాణం చేపడుతున్నట్టు చెప్పారు. సాంకేతికత, పర్యావరణం, మౌలిక వసతులు, పెట్టుబడులు సమన్వయంతో అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ సమీక్షలో మంత్రి పి. నారాయణ, పురపాలక శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు, సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నకిలీ వెబ్‌సైట్ల మోసం

- టీటీడీ కీలక హెచ్చరిక
- అధికారిక పోర్టల్‌నే నమ్మండి
- మధ్యవర్తుల చేతిలో మోసపోవద్దు



తిరుమల శ్రీవారి దర్శనం, వసతి గదులు, ఆర్జిత సేవల బుకింగ్‌ల కోసం భక్తులు తప్పనిసరిగా టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌ను మాత్రమే ఉపయోగించాలని టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సూచించారు. సోషల్ మీడియా వేదికలు, అనధికారిక వెబ్‌సైట్లు, మధ్యవర్తులు చెప్పే తప్పుడు సమాచారాన్ని నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. భక్తుల విశ్వాసాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నకిలీ పోర్టల్‌ల ద్వారా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని తెలిపారు.

### అధికారిక సమాచారం అందుబాటులోనే


శ్రీవారి దర్శనం, వసతి, ఆర్జిత సేవలు, టికెట్ల విడుదల, రద్దు అయిన టికెట్ల లభ్యత, వివిధ దర్శనాల వివరాలు, వేచి ఉండే సమయం వంటి పూర్తి సమాచారాన్ని టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌లో నిరంతరం నవీకరిస్తున్నట్లు వెంకయ్య చౌదరి తెలిపారు. ఎస్వీబీసీ ద్వారా కూడా అధికారిక సమాచారాన్ని భక్తులకు చేరవేస్తున్నామని వెల్లడించారు.

### సందేహాలుంటే కాల్ సెంటర్‌ను సంప్రదించండి

టికెట్లకు సంబంధించిన సందేహాలు ఉంటే టీటీడీ కాల్ సెంటర్ 155257ను సంప్రదించాలని అదనపు ఈవో సూచించారు. అక్కడ అధికారిక సమాచారం, పూర్తి స్పష్టత లభిస్తుందని చెప్పారు. శ్రీవారి సేవల్లో పారదర్శకత, భక్తుల భద్రతకు టీటీడీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి భక్తుడు అధికారిక మార్గాల ద్వారానే బుకింగ్‌లు చేసుకుని మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని పునరుద్ఘాటించారు.

# హైకోర్టు కీలక ఆదేశాలు

- సాయికృష్ణ కేసులో ట్విస్ట్
- పిటిషన్ ఉపసంహరణపై ప్రశ్నలు
- పోరాటం కొనసాగుతుందన్న పిన్ని




సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి అనూహ్యంగా ఉపసంహరించుకోవడంతో ఏపీ హైకోర్టు వివరణ కోరింది. మొదట సీబీఐ విచారణ ఎందుకు కోరారో, ఇప్పుడు ఎందుకు వెనక్కి తీసుకుంటున్నారో పూర్తి వివరాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

### పిన్ని కనకదుర్గ సంచలన ఆరోపణలు

సాయికృష్ణ పిన్ని, అడ్వకేట్ కనకదుర్గ సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయలక్ష్మిపై తీవ్ర ఒత్తిళ్లు ఉన్నాయని ఆరోపించారు. అందుకే మానవ హక్కుల కమిటీ సాయం వద్దని చెప్పారని పేర్కొన్నారు. విజయలక్ష్మి కేసు నుంచి తప్పుకున్నా తాను వెనక్కి తగ్గబోనని స్పష్టం చేశారు. మానవ హక్కుల కమిటీ తరఫున న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. విజయలక్ష్మిని కోర్టుకు తీసుకురావడంలో హైడ్రామా జరిగిందని కనకదుర్గ ఆరోపించారు. న్యాయవాదులను కూడా ఒత్తిళ్ల కారణంగానే మార్చుకున్నారని అన్నారు. ఈ వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో తమకు తెలియదని చెప్పారు. అయినా సాయికృష్ణకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

### కోర్టు తదుపరి చర్యలు

గత నెల 26న సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సీబీఐ దర్యాప్తు కోరుతూ విజయలక్ష్మి హైకోర్టును ఆశ్రయించారు. హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ కొనసాగుతున్న సమయంలో అనుబంధ పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఇప్పుడు అదే పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. పూర్తి వివరాలు సమర్పించాలని పిటిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణలో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# ముద్రగడకు కన్నీటి వీడ్కోలు

- పాడె మోసిన వైఎస్ జగన్

కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం భౌతికకాయానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. కాకినాడ జిల్లా కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి చేరుకున్న జగన్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, ముద్రగడ కుటుంబానికి తమ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

### అంత్యక్రియల్లో ప్రత్యక్ష భాగస్వామ్యం


ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల్లో వైఎస్ జగన్ స్వయంగా పాల్గొన్నారు. పార్థివదేహం ఉన్న పాడెను భుజాన మోసి చివరి వీడ్కోలు పలికారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు కిర్లంపూడిలోనే ఉండి నివాళి అర్పించారు. ముద్రగడ ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి వాతావరణం తీవ్ర భావోద్వేగానికి లోనైంది.

### భీమవరం నుంచి కిర్లంపూడికి ప్రయాణం

అంతకుముందు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో వైఎస్ జగన్ ఆక్వా రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అక్కడి కార్యక్రమం ముగిసిన తర్వాత హెలికాప్టర్‌లో జగ్గంపేటకు చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గంలో కిర్లంపూడికి వెళ్లి ముద్రగడ భౌతికకాయానికి నివాళులర్పించారు.

### భారీగా తరలివచ్చిన అభిమానులు

ముద్రగడ పద్మనాభానికి చివరి వీడ్కోలు పలికేందుకు రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కిర్లంపూడికి చేరుకున్నారు. చివరిసారిగా ఆయనను చూసేందుకు వేలాది మంది బారులు తీరారు. అంతిమయాత్రలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ముద్రగడ ప్రజా జీవితానికి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు నివాళులర్పించారు. ఆయన మరణం కాపు సమాజానికి, రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు.



ప్రభాత కిరణమ్
సత్యానికి వారధి
General News
గురువారం 16 జులై 2026
www.prabhathakiranam.com

# పోక్సో అమలులో రాజీ వద్దు

- సీఎం రేవంత్ రెడ్డికి పవన్ లేఖ
- బాధితుల రక్షణకు ప్రత్యేక వ్యవస్థ



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోక్సో చట్టం సమర్థవంతంగా అమలు కావాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్‌కు లేఖలు రాశారు. పోక్సో కేసుల్లో నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చాక బాధితులు, వారి కుటుంబాలను బెదిరించడం, దాడులు చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భద్రతకు కఠిన చర్యలు తప్పనిసరి అని స్పష్టం చేశారు.

## షాబాద్ ఘటన ప్రస్తావన

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో పోక్సో కేసు నిందితుడు బెయిల్‌పై విడుదలైన తర్వాత మైనర్ బాలికతో పాటు ఆరుగురిని హత్య చేసిన ఘటనను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా పోక్సో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. బాధితుల భద్రతకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి

పోక్సో కేసులను విచారించే దర్యాప్తు అధికారులకు బాలలతో సున్నితంగా వ్యవహరించే అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని పవన్ కల్యాణ్ సూచించారు. ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, డిజిటల్ సాక్ష్యాలు, వైద్య నిపుణులతో సమన్వయం వంటి అంశాల్లో అధికారులు నైపుణ్యం పెంచుకోవాలని పేర్కొన్నారు. దీంతో కేసుల దర్యాప్తు మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. బాధితులకు వైద్య పరీక్షలు 24 గంటల్లో పూర్తి చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. అవసరమైన ఫోరెన్సిక్ పరీక్షలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సాధారణ కేసుల్లో 60 రోజుల్లో, క్లిష్టమైన కేసుల్లో 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్ దాఖలు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను జిల్లా ఎస్పీలు, రేంజ్ ఐజీలు ప్రతి నెల సమీక్షించాలని పేర్కొన్నారు.

## బాధితుల భద్రతకు ప్రత్యేక ప్రణాళిక

ప్రతి పోక్సో కేసులో బెయిల్ విచారణ సమయంలో నిందితుడి నుంచి బాధితుడికి ఉన్న ముప్పుపై పూర్తి నివేదిక సమర్పించాలని పవన్ కల్యాణ్ సూచించారు. బెయిల్ పిటిషన్లను గట్టిగా వ్యతిరేకించాలని అభిప్రాయపడ్డారు. ప్రతి బాధితుడికి ప్రత్యేక రక్షణ ప్రణాళిక అమలు చేయాలని కోరారు. పిల్లలపై లైంగిక నేరాలను సాధారణ పరిపాలనా అంశంగా చూడకూడదని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టి 30 రోజుల్లో అమలు నివేదిక సమర్పించాలని కోరారు. నెల్లూరు జిల్లా రెహమతాబాద్ దర్గాలో పోక్సో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇప్పటికీ మతపరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయాన్ని కూడా పవన్ కల్యాణ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



# మొక్కే జీవరక్ష

- సైకిల్ యాత్రతో పచ్చని సందేశం

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా తమిళనాడుకు చెందిన శ్రీ కే. ముత్తుసెల్వన్ చేపట్టిన సైకిల్ యాత్ర అందరినీ ఆకట్టుకుంటోంది. 2021 డిసెంబర్ 21న ప్రారంభమైన ఈ యాత్రలో ఆయన ఇప్పటివరకు 38,600 కిలోమీటర్లు ప్రయాణించి 8,02,060 మొక్కలు నాటారు. 122 కిలోల బరువున్న గేర్, ఎలక్ట్రిక్ సపోర్ట్ లేని సైకిల్‌పై 23 రాష్ట్రాలు, 576 జిల్లాలు, 6 వేలకుపైగా మండలాలు సందర్శించారు. తాజాగా కడప జిల్లా బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని తన యాత్ర వివరాలను ఎస్ఐ రంగారావుకు వివరించారు. ముత్తుసెల్వన్ సేవలను అభినందించిన పోలీసులు, ఆయన పర్యావరణ సందేశం మరింత మందికి చేరాలని ఆకాంక్షించారు. తదుపరి మయన్మార్, థాయ్‌లాండ్, వియత్నాంలోనూ తన పచ్చదనం యాత్ర కొనసాగించనున్నారు.



# పుట్టా పోలమ్మకు లోకేశ్ నివాళి

- కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రొద్దుటూరులో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నివాసానికి వెళ్లి ఆయన మాతృమూర్తి స్వర్గీయ పుట్టా పోలమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సవితతో కలిసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం పుట్టా సుధాకర్ యాదవ్, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పుట్టా పోలమ్మ సేవాభావం, నిరాడంబర జీవనం, కుటుంబ విలువలకు ప్రతీకగా నిలిచారని లోకేశ్ పేర్కొన్నారు. ఆమె ఆదర్శాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరావతి చాంపియన్‌షిప్‌కు సన్నాహాలు

- సెలక్షన్స్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరంలో జూలై 23, 24, 25 తేదీల్లో నిర్వహించనున్న "అమరావతి చాంపియన్‌షిప్-2026" సెలక్షన్స్‌కు సంబంధించిన గోడపత్రికను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణారెడ్డి, కూటమి నాయకులు, క్రీడా నిర్వాహకులు పాల్గొన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఈ చాంపియన్‌షిప్ మంచి వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు సెలక్షన్స్‌లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# మీరూ.. దొరికిపోతారు?

- ఫేక్ నెంబర్ వాడుతున్నారా?
- ఇష్టానుసారంగా నెంబర్ ప్లేటా?
- నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం
- ట్రాఫిక్ పోలీసుల భారీ దాడులు!
- వాహనాలు సీజ్, ఐదు క్రిమినల్ కేసులు

**హైదరాబాద్‌లో నకిలీ, మార్పులు చేసిన నంబర్ ప్లేట్లతో రోడ్లపై తిరుగుతున్నారా? ఇష్టానుసారంగా అక్షరాలు, అంకెలు మార్చి ట్రాఫిక్ పోలీసులు కళ్లు గప్పి తిరుగుతున్నారా? ప్రభుత్వాన్ని చీట్ చేయాలనుకుంటే ఇక తప్పించుకోవడం కష్టం. ట్రాఫిక్ పోలీసులు జీరో టాలరెన్స్‌తో భారీ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ఐదు క్రిమినల్ కేసులు నమోదు చేసి పలు వాహనాలను సీజ్ చేశారు. హెచ్‌ఎస్‌ఆర్‌పీ కాకుండా ఇతర ప్లేట్లు ఉపయోగించడం, అంకెలను దాచడం, స్టిక్కర్లు అతికించడం, తాత్కాలిక ప్లేట్లతో తిరగడం తీవ్ర నేరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. నగరవ్యాప్తంగా తనిఖీలు మరింత ముమ్మరం కానున్న నేపథ్యంలో నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు, వాహనం సీజ్, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.**




హైదరాబాద్ నగరంలో నకిలీ, మార్పులు చేసిన, అనధికారిక వాహన నంబర్ ప్లేట్లపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఇటీవల పౌరుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో తనిఖీలు మరింత కఠినతరం చేశారు. గత వారం రోజుల వ్యవధిలో నకిలీ నంబర్ ప్లేట్లు ఉపయోగించిన వారిపై ఐదు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. పలు వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు ప్రారంభించారు.

## ఈ ప్రాంతాల్లో కేసులు

జూబ్లీహిల్స్, మలక్‌పేట్, బేగంబజార్, అబిడ్స్, కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ కేసులు నమోదయ్యాయి. వాహనాల అసలు గుర్తింపును దాచేందుకు నకిలీ నంబర్ ప్లేట్లు ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలను తప్పించుకోవడం, నేరాలకు వాహనాలను వినియోగించడం వంటి చర్యలను అరికట్టడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యమని అధికారులు తెలిపారు.

## హెచ్ఎస్ఆర్‌పీ తప్పనిసరి

ప్రభుత్వం ఆమోదించిన హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ (హెచ్ఎస్ఆర్‌పీ) మాత్రమే చట్టబద్ధమని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్ స్పష్టం చేశారు. నంబర్ ప్లేట్లలో అక్షరాలు మార్చడం, అంకెలను దాచడం, స్టిక్కర్లు అతికించడం, తాత్కాలిక ప్లేట్లు ఉపయోగించడం పూర్తిగా చట్టవిరుద్ధమని హెచ్చరించారు.

## జీరో టాలరెన్స్ విధానం

నకిలీ నంబర్ ప్లేట్ల విషయంలో జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నామని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఇలాంటి ఉల్లంఘనలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు వాహనాలను వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. నగరవ్యాప్తంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు.

## వాహనదారులకు హెచ్చరిక

వాహనదారులు తప్పనిసరిగా చట్టబద్ధమైన హెచ్ఎస్ఆర్‌పీ నంబర్ ప్లేట్లనే వినియోగించాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, రోడ్లపై క్రమశిక్షణ కోసం ఈ ప్రత్యేక డ్రైవ్‌ను మరింత విస్తరించనున్నట్లు అధికారులు తెలిపారు. నకిలీ నంబర్ ప్లేట్ల వినియోగం తీవ్ర నేరంగా పరిగణిస్తామని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# ఏఐ వర్సెస్ సోషల్ మీడియా

- ఏఐతో సోషల్ మీడియా సురక్షితమేనా?
- హానికర కంటెంట్‌కు అడ్డుకట్ట లేదా?
- ఏఐ పరిమితులపై కొత్త చర్చ
- అసలు ప్రమాదం అల్గోరిథమ్‌లోనే!




**చేతిలోని మొబైల్ స్క్రీన్ ఒక్కసారిగా వెలుగుతుంది. కొన్ని సెకన్లలోనే వందల పోస్టులు, వీడియోలు, రీల్స్ కళ్ల ముందుగా మెరుస్తాయి. వాటి వెనుక కనిపించని పనిచేస్తోన్న అదృశ్య శక్తి AI. ఇప్పుడు వ్యూయర్‌కు కన్ఫ్యూజన్.. ఏది చూడాలి, దేన్ని స్కిప్ కొట్టాలి. ఏది వైరల్ కావాలి అనేది అదే నిర్ణయిస్తోంది. భద్రత పేరుతో హానికర కంటెంట్‌ను అడ్డుకునే బాధ్యత కూడా అదే భుజాన వేసుకుంది. కానీ ప్రశ్న మాత్రం ఇంకా మిగిలే ఉంది. ప్రమాదాన్ని ఆపాల్సిన వ్యవస్థే కొన్ని సందర్భాల్లో అదే ప్రమాదాన్ని మరింత మందికి చేరుస్తోందా? ఏఐ నిజంగా సోషల్ మీడియాను సురక్షితం చేస్తుందా? లేక వ్యాపార ప్రయోజనాల కోసం పనిచేసే అల్గోరిథమ్‌ల ముందు అది కూడా బలహీనంగా మారుతోందా? ఇదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చకు వచ్చిన అసలు ప్రశ్న.**

సోషల్ మీడియా వేదికలను సురక్షితంగా మార్చేందుకు కృత్రిమ మేధే ప్రధాన ఆయుధమని మెటా వంటి సంస్థలు ఎన్నో ఏళ్లుగా చెబుతున్నాయి. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, మెసెంజర్ వేదికల్లో హానికర పోస్టులు, అసభ్య కంటెంట్, హింసాత్మక వీడియోలు, బాలల దుర్వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని వేగంగా గుర్తించి తొలగించగలదని ప్రచారం చేస్తున్నాయి. కోట్లాది మంది వినియోగదారులకు సురక్షిత అనుభవం కల్పించడమే లక్ష్యమని ప్రకటిస్తున్నాయి. అయితే వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా కనిపిస్తోంది. అత్యాధునిక ఏఐ వచ్చినా సమస్య పూర్తిగా తగ్గలేదనే అభిప్రాయం బలపడుతోంది.

## ఏఐ గుర్తించేది నేర్పినదే

ఏఐ ఎంత తెలివైనదైనా దానికి ఇచ్చిన శిక్షణకు మాత్రమే పరిమితం అవుతుంది. ముందుగా చూపించిన నమూనాలను మాత్రమే వేగంగా గుర్తిస్తుంది. కొత్త తరహా మోసాలు, మారిన భాష, సంకేత పదాలు, దాచిపెట్టిన హానికర సమాచారం చాలా సందర్భాల్లో దాని దృష్టికి రావు. అందుకే నిబంధనలకు విరుద్ధమైన పోస్టులు కొంతకాలం వేదికలపై కొనసాగుతుంటాయి. సమస్య సాంకేతికతలో కాదనే అభిప్రాయం ఇక్కడి నుంచే మొదలవుతోంది.

## లోపం ఏఐలో కాదు... అల్గోరిథమ్‌లో

ఇప్పటి వరకు ఎక్కువగా చర్చించని అంశం ఇదే. సోషల్ మీడియా వేదికల అసలు వ్యాపార విధానం వినియోగదారుడు ఎక్కువసేపు యాప్‌లోనే ఉండేలా రూపొందించబడింది. ఎక్కువ సమయం అంటే ఎక్కువ ప్రకటనలు. ఎక్కువ ప్రకటనలు అంటే ఎక్కువ ఆదాయం. ఈ లక్ష్యంతో రూపొందించిన అల్గోరిథమ్‌లు ఆసక్తి, వివాదం, సంచలనం కలిగించే పోస్టులను ముందుగా చూపిస్తాయి. అలాంటి కంటెంట్‌పై స్పందనలు ఎక్కువగా వస్తాయని వ్యవస్థ భావిస్తుంది. ఈ పరిస్థితిలో ఏఐ ఒకవైపు హానికర పోస్టులను తొలగించే ప్రయత్నం చేస్తుంటే, మరోవైపు అదే అల్గోరిథమ్ సంచలన కంటెంట్‌ను మరింత మందికి చేరవేస్తోంది. ఇదే అసలు వైరుధ్యం.

## మెటాకు ఎదురైన విమర్శలు

ఇటీవల మెటా విడుదల చేసిన ఏఐ ఆధారిత చిత్రాల ఫీచర్ కూడా వివాదానికి దారితీసింది. ఇతరుల పబ్లిక్ ఇన్‌స్టాగ్రామ్ ఫొటోలను ఉపయోగించి చిత్రాలు రూపొందించే సదుపాయాన్ని ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. అంతకు ముందు భారతదేశంలో బాలల లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన ప్రకటనలు ఇన్‌స్టాగ్రామ్‌లో కనిపించినట్లు అంతర్జాతీయ మీడియా దర్యాప్తులు వెల్లడించాయి. తొలుత అవి నిబంధనలకు విరుద్ధం కావని సమాధానం ఇచ్చిన సంస్థ, తర్వాత వాటిని తొలగించింది. ఈ ఘటన సాంకేతిక వ్యవస్థలపై కొత్త ప్రశ్నలు లేవనెత్తింది.

## కోర్టులు కూడా ఇదే ప్రశ్నిస్తున్నాయి

అమెరికాలో మెటా, యూట్యూబ్ వంటి సంస్థలపై నమోదైన కేసుల్లో కూడా ప్రధానంగా చర్చకు వచ్చిన అంశం ఇదే. పిల్లలు ఎక్కువసేపు వేదికల్లో ఉండేలా రూపకల్పన చేశారని ఆరోపణలు వచ్చాయి. కొన్ని కేసుల్లో నష్టపరిహారం చెల్లించాలని కోర్టులు తీర్పులు ఇచ్చాయి. వినియోగదారుల సంక్షేమం కంటే వినియోగ సమయానికే ప్రాధాన్యం ఇచ్చారనే విమర్శలు అక్కడ కూడా వినిపించాయి.

## ఏఐ ఒక్కటే పరిష్కారం కాదు

హానికర కంటెంట్‌ను వేగంగా గుర్తించడంలో ఏఐ ఉపయోగకరమే. కానీ సమస్యకు మూలమైన అల్గోరిథమ్‌లు మారకపోతే పూర్తి భద్రత సాధ్యం కాదు. ఎక్కువ స్పందన వచ్చే పోస్టులను ముందుకు నెట్టే విధానం కొనసాగినంతకాలం వివాదాస్పద కంటెంట్ వ్యాప్తి ఆగదు. అందుకే నిపుణులు ఇప్పుడు కొత్త దిశగా ఆలోచించాలని సూచిస్తున్నారు. ఏఐ ఎంత శక్తివంతమైంది అనేది కాదు... అల్గోరిథమ్ ఎవరికి సేవ చేస్తోంది అనేదే అసలు ప్రశ్న. వినియోగదారుల భద్రతకు ప్రాధాన్యం ఇచ్చే రూపకల్పన వచ్చినప్పుడే సోషల్ మీడియా నిజమైన అర్థంలో సురక్షిత వేదికగా మారే అవకాశం ఉంటుంది.

# ఇరాన్-సౌదీ భాయి భాయి

- చేరువవుతున్న కొత్త వ్యూహం!
- ట్రంప్‌నకు చెయ్యిస్తోన్న గల్ఫ్ కంట్రీ



అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య సౌదీ అరేబియా అనుసరిస్తున్న వైఖరి అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఒకప్పుడు ఇరాన్‌కు కఠిన ప్రత్యర్థిగా వ్యవహరించిన రియాద్ ఇప్పుడు ఉద్రిక్తతలు తగ్గించాలని కోరుతోంది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు సౌదీ ప్రతినిధి బృందాన్ని పంపడం విశేషంగా మారింది. అదే సమయంలో సౌదీ విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మధ్య నిరంతర చర్చలు కొనసాగుతున్నాయి.

## యుద్ధం నేర్పిన గుణపాఠం

అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంది. సౌదీలోని కీలక చమురు మౌలిక వసతులపైనా ప్రభావం పడింది. హోర్ముజ్ జలసంధిని తాత్కాలికంగా మూసివేయడంతో ప్రపంచ చమురు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చమురు ధరలు భారీగా పెరిగాయి. సౌదీ ఆర్థిక వ్యవస్థకు కోట్ల డాలర్ల నష్టం వాటిల్లింది. అమెరికా భద్రతా హామీలు పూర్తిగా సరిపోవని భావన రియాద్‌లో బలపడినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

## 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'కు దూరం

హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవాలనే ఉద్దేశంతో అమెరికా చేపట్టిన 'ప్రాజెక్ట్ ఫ్రీడమ్'లో చేరేందుకు సౌదీ నిరాకరించింది. మరోసారి ఇరాన్ లక్ష్యంగా మారే ప్రమాదాన్ని తగ్గించుకోవాలన్నదే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా భావిస్తున్నారు. యుద్ధం మరింత విస్తరించకుండా నియంత్రణ అవసరమని సౌదీ నిరంతరం పిలుపునిస్తోంది.

సౌదీ ప్రతిష్ఠాత్మక 'విజన్-2030' ప్రణాళికలో భాగమైన నియోమ్ మెగా ప్రాజెక్టుపై యుద్ధ ప్రభావం పడింది. పెట్టుబడిదారుల విశ్వాసం దెబ్బతింది. కొన్ని కీలక ఒప్పందాలు నిలిచిపోయాయి. చమురు ఎగుమతులకు ప్రత్యామ్నాయ మార్గాలపై ఆధారపడాల్సి వచ్చింది. ఎర్ర సముద్ర మార్గం కూడా హౌతీ తిరుగుబాటుదారుల ముప్పుతో అసురక్షితంగా మారే అవకాశం ఉండటంతో రియాద్ మరింత అప్రమత్తమైంది.

## ముస్లిం దేశాల బ్యాలెన్సింగ్ యాక్ట్

మక్కా, మదీనా పవిత్ర క్షేత్రాల సంరక్షక దేశంగా సౌదీకి ముస్లిం ప్రపంచంలో ప్రత్యేక స్థానం ఉంది. ఇరాన్ ప్రభావం పెరుగుతున్న సమయంలో బహిరంగ ఘర్షణ కంటే సమతుల్య దౌత్యానికే ప్రాధాన్యం ఇవ్వాలని రియాద్ భావిస్తున్నట్లు కనిపిస్తోంది. చైనా మధ్యవర్తిత్వంతో 2023లో కుదిరిన సయోధ్యను కొనసాగిస్తూ భద్రత, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడమే సౌదీ లక్ష్యంగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెరికాతో భాగస్వామ్యాన్ని కొనసాగిస్తూ, ఇరాన్‌తో ఉద్రిక్తతలను తగ్గించే ద్వంద్వ వ్యూహాన్ని సౌదీ అనుసరిస్తోందనే అభిప్రాయం బలపడుతోంది.

# ప్రేమ పేరుతో వేధింపులు

- మాదాపూర్‌లో యువకుడి దారుణ హత్య!
- హాస్టల్ ఎదుటే, కత్తులతో దాడి
- కులాంతర ప్రేమే కారణమా?



హైదరాబాద్‌లోని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడిని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. హాస్టల్ బయటకు పిలిచి కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి అక్కడికక్కడే చంపేశారు. మృతుడిని వరంగల్ జిల్లా మాదన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిన్నపల్లి భాస్కర్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## ప్రేమ వ్యవహారమే కారణమా?

ప్రాథమిక సమాచారం ప్రకారం కులాంతర ప్రేమ వ్యవహారమే హత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. భాస్కర్ తన గ్రామానికి చెందిన ఓ యువతిని ప్రేమించాడు. కులం వేరు కావడంతో ఆమె కుటుంబ సభ్యులు ఈ ప్రేమను అంగీకరించలేదు. అనంతరం ఆమెకు మరో వ్యక్తితో వివాహం చేశారు. కొంతకాలానికే దాంపత్య జీవితం విఫలమై విడాకులు జరిగాయి. ఈ పరిణామాలకు భాస్కర్ కారణమని యువతి తండ్రి రాజు కక్ష పెంచుకున్నట్లు సమాచారం. మంగళవారం రాత్రి అయ్యప్ప సొసైటీలోని భాస్కర్ ఉంటున్న హాస్టల్ వద్దకు ఐదుగురు వ్యక్తులు వచ్చారు. మాట్లాడాల్సి ఉందని చెప్పి అతడిని బయటకు పిలిచారు. గేటు దాటగానే కత్తులు, కర్రలతో దాడి చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన తోటి సిబ్బందిని కూడా పట్టించుకోకుండా దుండగులు భాస్కర్‌పై వరుసగా దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. "మా పరువు తీశావ" అంటూ దాడి చేసినట్లు వారు వెల్లడించారు.

## కుటుంబ సభ్యుల ఫిర్యాదు

భాస్కర్ అన్న మధు మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యువతి కుటుంబ సభ్యులే తన తమ్ముడిని హత్య చేశారని ఆరోపించారు. గతంలో కూడా భాస్కర్‌ను చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. హత్యలో పాల్గొన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. సీసీటీవీ దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరిస్తున్నారు. ప్రేమ, పరువు పేరుతో జరిగిన ఈ హత్య నగరంలో మరోసారి భద్రతపై చర్చకు దారితీసింది. నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.

ప్రభాత కిరణమ్
సత్యానికి వారధి

4
GENERAL NEWS
గురువారం 16 జులై 2026
www.prabhathakiranam.com

# వీడ్కోలులో వైసీపీ పాలిటిక్స్
## ముద్రగడ అంత్యక్రియల్లో రాజకీయ రగడ!



విషాద వేళలో కూడా వైసీపీ రాజకీయాలకు తెరలేపిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల వ్యవహారాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించిందని ప్రత్యర్థి వర్గాలు విమర్శిస్తున్నాయి. చివరి వీడ్కోలు కూడా వివాదాలకు వేదిక కావడం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. తండ్రిని చివరిసారి చూసేందుకు వచ్చిన ఆయన కుమార్తెకు ఇబ్బందులు ఎదురయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ముద్రగడ అభిమానుల పేరుతో కొందరు "గో బ్యాక్" అంటూ నినాదాలు చేశారు. ఈ ఘటనపై వివిధ రాజకీయ వర్గాలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. విషాద సమయంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం బాధాకరమని పలువురు అభిప్రాయపడ్డారు.

**అధికారిక లాంఛనాలపై భిన్నాభిప్రాయాలు**

ముద్రగడకు ఉన్న రాజకీయ సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకు వచ్చింది. అయితే కుటుంబ సభ్యులు ఆ ప్రతిపాదనను అంగీకరించలేదని సమాచారం. ఈ విషయాన్ని మాజీ మంత్రి జక్కంపూడి రాజా మీడియాకు వెల్లడించారు. కుటుంబ నిర్ణయాన్ని గౌరవించాల్సిందేనని ఒక వర్గం చెబుతుండగా, దీనిని రాజకీయ కోణంలో చూడకూడదని మరో వర్గం అభిప్రాయపడుతోంది.

**వైసీపీపై విమర్శలు**

ముద్రగడ జీవితాంతం రాజకీయ ప్రయోజనాల కోసం వైసీపీ ఉపయోగించుకుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఐదేళ్ల పాలనలో ఆయనకు తగిన గౌరవం, పదవులు ఇవ్వలేదని ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు మాత్రం సానుభూతి రాజకీయాలు చేస్తోందని ఆరోపిస్తున్నారు. ముద్రగడకు దక్కాల్సిన గౌరవాన్ని చివరి దశలో కూడా దూరం చేసిందని ఆక్షేపిస్తున్నారు. ముద్రగడ మరణం తర్వాత కాపు రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. ఈ వ్యవహారం సామాజిక వర్గాల మధ్య విభేదాలను పెంచేలా మారిందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. ముద్రగడ రాజకీయ ప్రస్థానానికి తగిన గౌరవం ఇవ్వాలనే అభిప్రాయం అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నా, ఆయన అంత్యక్రియల చుట్టూ నెలకొన్న వివాదం మాత్రం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.



## ఓటర్లకు మరో అవకాశం

- సర్ గడువు పొడిగింపు!
- ఆగస్టు 3 వరకు నమోదు
- అక్టోబర్ 12న తుది జాబితా
- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. ముందుగా ఈ నెల 24తో ముగియాల్సిన ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణకు అదనపు సమయం కల్పించింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అవగాహన లోపం కారణంగా నమోదు ప్రక్రియ మందగించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. (వివరాలు 5లో..)




## ప్రాణాలతో వాంగ్‌చుక్ పోరాటం

- హైకోర్టు జోక్యం కోరుతూ పిటిషన్!
- 18వ రోజు దీక్ష, 9 కిలోల బరువు తగ్గుదల
- అత్యంత విషమంగా సీజేపీ నేత ఆరోగ్యం

ఒక పరీక్ష... లక్షల మంది విద్యార్థుల భవిష్యత్. ఒక అనుమానం... దేశ విద్యా వ్యవస్థపై నమ్మకానికి పెద్ద ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం కోసం ఇప్పుడు ఒక వ్యక్తి తన ప్రాణాలనే పణంగా పెట్టాడు. రోజు రోజుకు క్షీణిస్తున్న శరీరం, తగ్గిపోతున్న బరువు, వైద్యుల హెచ్చరికలు... అయినా వెనక్కి తగ్గని సంకల్పం. ఇది కేవలం సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కాదు. ప్రభుత్వ పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, విద్యార్థులకు న్యాయం, ప్రజాస్వామ్యంలో బాధ్యత కోరుతూ సాగుతున్న పోరాటం. ఒక వ్యక్తి ఆరోగ్యం కంటే పెద్దదిగా మారిన ఈ ఉద్యమం ఇప్పుడు దేశ మనస్సాక్షిని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వం స్పందిస్తుందా? లేక ఈ పోరాటం మరింత విషాదంగా మారుతుందా అన్న ఆందోళన దేశవ్యాప్తంగా వ్యక్తమవుతోంది. (వివరాలు 5లో..)



## ఇరాన్-సౌదీ భాయి భాయి

**ట్రంప్‌కు చెయ్యిస్తోన్న గల్ఫ్ కంట్రీ**

**ఇరాన్‌కు చేరువవుతున్న కొత్త వ్యూహం!**


అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య సౌదీ అరేబియా అనుసరిస్తున్న వైఖరి అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. ఒకప్పుడు ఇరాన్‌కు కఠిన ప్రత్యర్థిగా వ్యవహరించిన రియాద్ ఇప్పుడు ఉద్రిక్తతలు తగ్గించాలని కోరుతోంది. ఇరాన్ అత్యున్నత నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు సౌదీ ప్రతినిధి బృందాన్ని పంపడం విశేషంగా మారింది. అదే సమయంలో సౌదీ విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ మధ్య నిరంతర చర్చలు కొనసాగుతున్నాయి. (3లో..)




## మీరూ దొరికిపోతారు?

- ఫేక్ నెంబర్ వాడుతున్నారా?
- ఇష్టానుసారంగా నెంబర్ ప్లేటా?
- నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం
- ట్రాఫిక్ పోలీసుల భారీ దాడులు!
- వాహనాలు సీజ్, ఐదు క్రిమినల్ కేసులు

హైదరాబాద్‌లో నకిలీ, మార్పులు చేసిన నంబర్ ప్లేట్లతో రోడ్లపై తిరుగుతున్నారా? ఇష్టానుసారంగా అక్షరాలు, అంకెలు మార్చి ట్రాఫిక్ పోలీసులు కళ్లు గప్పి తిరుగుతున్నారా? ప్రభుత్వాన్ని చీట్ చేయాలనుకుంటే ఇక తప్పించుకోవడం కష్టం. ట్రాఫిక్ పోలీసులు జీరో టాలరెన్స్‌తో భారీ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నకిలీ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే ఐదు క్రిమినల్ కేసులు నమోదు చేసి పలు వాహనాలను సీజ్ చేశారు. హెచ్ఎస్ఆర్‌పీ కాకుండా ఇతర ప్లేట్లు ఉపయోగించడం, అంకెలను దాచడం, స్టిక్కర్లు అతికించడం, తాత్కాలిక ప్లేట్లతో తిరగడం తీవ్ర నేరమని పోలీసులు హెచ్చరిస్తున్నారు. (3లో..)



## ఏఐ వర్సెస్ సోషల్ మీడియా

- ఏఐతో సోషల్ మీడియా సురక్షితమేనా?
- హానికర కంటెంట్‌కు అడ్డుకట్ట లేదా?
- ఏఐ పరిమితులపై కొత్త చర్చ
- అసలు ప్రమాదం అల్గోరిథమ్‌లోనే!

చేతిలోని మొబైల్ స్క్రీన్ ఒక్కసారిగా వెలుగుతుంది. కొన్ని సెకన్లలోనే వందల పోస్టులు, వీడియోలు, రీల్స్ కళ్ల ముందుగా మెరుస్తాయి. వాటి వెనుక కనిపించని పనిచేస్తోన్న అదృశ్య శక్తి AI. ఇప్పుడు వ్యూయర్‌కు కన్ఫ్యూజన్.. ఏది చూడాలి, దేన్ని స్కిప్ కొట్టాలి. ఏది వైరల్ కావాలి అనేది అదే నిర్ణయిస్తోంది. భద్రత పేరుతో హానికర కంటెంట్‌ను అడ్డుకునే బాధ్యత కూడా అదే భుజాన వేసుకుంది. కానీ ప్రశ్న మాత్రం ఇంకా మిగిలే ఉంది. (3లో..)

# ₹ 60 వేల కోట్ల పెట్టుబడులు

వివరాలు 5లో..

# ఫ్యూచర్ సిటీకి అమెజాన్ బిగ్ బూస్ట్

- అత్యంత అధునాతనంగా నగర నిర్మాణం
- గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ తీర్చిదిద్దే ప్రణాళిక
- అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణకు వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో విధానంలో వేగంగా అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి నెల పెట్టుబడుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ ప్రపంచ స్థాయి సాంకేతిక నగరంగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.






**రూ.60 వేల కోట్ల భారీ పెట్టుబడి**

అమెజాన్ సంస్థ వచ్చే 12 ఏళ్లలో తెలంగాణలో రూ.60 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో మరో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. తొలి దశ నిర్మాణ పనులు 24 నెలల్లో పూర్తికానుండగా, మిగతా విస్తరణ పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.125 కోట్ల ప్రోత్సాహకాలు, రాయితీలు కూడా అందించింది.

**మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం**

2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఐఎస్‌బీ, నల్సార్ వంటి ప్రముఖ విద్యాసంస్థల సహకారంతో భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. (వివరాలు 5లో..)

## పోక్సో అమలులో రాజీ వద్దు

**సీఎం రేవంత్ రెడ్డికి పవన్ లేఖ • బాధితుల రక్షణకు ప్రత్యేక వ్యవస్థ**




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోక్సో చట్టం సమర్థవంతంగా అమలు కావాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్‌కు లేఖలు రాశారు. పోక్సో కేసుల్లో నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చాక బాధితులు, వారి కుటుంబాలను బెదిరించడం, దాడులు చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భద్రతకు కఠిన చర్యలు తప్పనిసరి అని స్పష్టం చేశారు.

**• షాబాద్ ఘటన ప్రస్తావన**

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో పోక్సో కేసు నిందితుడు బెయిల్‌పై విడుదలైన తర్వాత మైనర్ బాలికతో పాటు ఆరుగురిని హత్య చేసిన ఘటనను పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా పోక్సో చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని సూచించారు. బాధితుల భద్రతకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.



3లో..



5లో..

## ఢిల్లీలో కేటీఆర్ సీసీఐ పోరు

- విశాఖ ప్లాంట్‌లా ఆదుకోండి
- కేంద్ర మంత్రితో బృందం భేటీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని రైతులు, సీసీఐ సాధన సమితి ప్రతినిధులతో కలిసి కలిశారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరించాలని కోరారు.



## ఆస్తి వేలం వివాదం

**సుప్రీంకోర్టుకు బండ్ల గణేష్**

**బ్యాంక్ చర్యలపై న్యాయ పోరాటం**

ప్రముఖ నిర్మాత, నటుడు బండ్ల గణేష్ తన ఆస్తి వేలం వివాదం కేసులో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన ఆస్తి వేలం ప్రక్రియను సవాలు చేస్తూ ప్రత్యేక అనుమతి పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. ఇటీవల తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరారు. ఈ కేసు వచ్చే సోమవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. (వివరాలు 5లో..)

## ప్రేమ పేరుతో వేధింపులు

**మాదాపూర్‌లో యువకుడి దారుణ హత్య!**

**హాస్టల్ ఎదుటే, కత్తులతో దాడి**

**కులాంతర ప్రేమే కారణమా?**

హైదరాబాద్‌లోని మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ యువకుడిని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేశారు. హాస్టల్ బయటకు పిలిచి కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి అక్కడికక్కడే చంపేశారు. మృతుడిని వరంగల్ జిల్లా మాదన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చిన్నపల్లి భాస్కర్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. (3లో..)





## వద్దంటే వానలు..

**విరుచుకుపడనున్న వర్షాలు**

**13 రాష్ట్రాలకు ఐఎండీ హెచ్చరిక!**

**తెలంగాణ, ఏపీలో ఆవర్తనం ప్రభావం**

**వేగంగా కదులుతున్న రుతుపవనాలు**

దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు మరోసారి చురుగ్గా మారాయి. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. (వివరాలు 5లో..)

## పనితీరుకు ప్రాధాన్యం

**త్వరలో పదవుల పందేరం**

**ఈ నెలలోనే 50 నామినేటెడ్ పోస్టులు**

**టీపీసీసీ చీఫ్ కీలక ప్రకటన!**

ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. హైదరాబాద్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన ఈ విషయం వెల్లడించారు. గతంలో సమర్థంగా పనిచేసిన వారికి మళ్లీ అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. పదవుల కేటాయింపులో పనితీరుకే అధిక ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు.



5లో..




# పనితీరుకు ప్రాధాన్యం

- త్వరలో పదవుల పందేరం
- ఈ నెలలోనే 50 నామినేటెడ్ పోస్టులు
- టీపీసీసీ చీఫ్ కీలక ప్రకటన!

ఈ నెలలోనే 50 నామినేటెడ్ పదవులను భర్తీ చేయనున్నట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. హైదరాబాద్‌లో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన ఈ విషయం వెల్లడించారు. గతంలో సమర్థంగా పనిచేసిన వారికి మళ్లీ అవకాశం కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. పదవుల కేటాయింపులో పనితీరుకే అధిక ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు.

### డీసీసీల పనితీరుపై సమీక్ష

డీసీసీ అధ్యక్షుల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆశించిన స్థాయిలో పని చేయని డీసీసీలను మార్చే అవకాశం కూడా ఉందన్నారు. మండల కమిటీల ఏర్పాటు విషయంలో డీసీసీల నివేదికలే కీలకమని చెప్పారు. పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు.
పార్టీ పదవుల అంశంపై పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో ఇప్పటికే చర్చించినట్లు తెలిపారు. మరో రెండు రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై తదుపరి నిర్ణయాలపై చర్చిస్తామని చెప్పారు. పాత పదవులను పునరుద్ధరించే అంశంపై ఇప్పటివరకు తుది నిర్ణయం తీసుకోలేదని వివరించారు.

### రేణుక వ్యాఖ్యలపై వివరణ

ఎంపీ రేణుకా చౌదరితో తాను మాట్లాడినట్లు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆమె వ్యాఖ్యల అసలు ఉద్దేశాన్ని వక్రీకరించి ప్రచారం చేశారని చెప్పారు. ఖమ్మంలో బీజేపీ, బీఆర్ఎస్ పరిస్థితిపై ఆమె చేసిన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని వెల్లడించారు. మిత్రపక్ష నేత కూనంనేనితో తమకు ఎలాంటి విభేదాలు లేవని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని గాంధీభవన్‌కు తీసుకురావడం అవసరం లేదన్నారు. నలుగురు, ఐదుగురు మినహా మిగతా డీసీసీ అధ్యక్షుల పనితీరు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# ₹ 60 వేల కోట్ల పెట్టుబడులు




- ఫ్యూచర్ సిటీకి అమెజాన్ బిగ్ బూస్ట్
- అత్యంత అధునాతనంగా నగర నిర్మాణం
- గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్ తీర్చిదిద్దే ప్రణాళిక
- అమెజాన్ డేటా సెంటర్‌కు సీఎం శంకుస్థాపన

ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణకు వచ్చే పరిశ్రమలకు సింగిల్ విండో విధానంలో వేగంగా అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి నెల పెట్టుబడుల పురోగతిపై సమీక్షలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ ప్రపంచ స్థాయి సాంకేతిక నగరంగా రూపుదిద్దుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### రూ.60 వేల కోట్ల భారీ పెట్టుబడి

అమెజాన్ సంస్థ వచ్చే 12 ఏళ్లలో తెలంగాణలో రూ.60 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఫ్యూచర్ సిటీలో డేటా సెంటర్ విస్తరణ కోసం 202 ఎకరాలు, చందన్‌వెల్లిలో మరో 98 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. తొలి దశ నిర్మాణ పనులు 24 నెలల్లో పూర్తికానుండగా, మిగతా విస్తరణ పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.125 కోట్ల ప్రోత్సాహకాలు, రాయితీలు కూడా అందించింది.

### మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం

2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ల స్థాయికి, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఐఎస్‌బీ, నల్సార్ వంటి ప్రముఖ విద్యాసంస్థల సహకారంతో భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు.

### హైదరాబాద్‌కు డిజిటల్ బలం

అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా హైదరాబాద్‌లో క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ, డిజిటల్ బ్యాంకింగ్, ఈకామర్స్, ఆరోగ్య సేవలు, ప్రభుత్వ డిజిటల్ సేవలకు అవసరమైన మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. స్టార్టప్‌లు, ఐటీ పరిశ్రమలకు కూడా ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని అధికారులు పేర్కొంటున్నారు.

### కాలుష్యరహిత నగరమే లక్ష్యం

హైదరాబాద్‌ను ప్రపంచంలోనే అత్యాధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని సీఎం తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఈవీ విధానాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. నగరంలోని సుమారు 3 వేల ఆర్టీసీ బస్సులు, 2 లక్షల ఆటోలను విద్యుత్ వాహనాలుగా మార్చే ప్రణాళిక అమలు చేస్తున్నామని వెల్లడించారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌పై జీరో పన్ను అమలు చేస్తున్నట్లు గుర్తుచేశారు. కాలుష్యం తగ్గించేందుకు నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలికి తరలించే చర్యలు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ తొలి మైలురాయిగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టే అవకాశాలు మెరుగవుతాయని సీఎం రేవంత్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.









# ఢిల్లీలో కేటీఆర్ సీసీఐ పోరు

- విశాఖ ప్లాంట్‌లా ఆదుకోండి
- కేంద్ర మంత్రితో బృందం భేటీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని రైతులు, సీసీఐ సాధన సమితి ప్రతినిధులతో కలిసి కలిశారు. ఆదిలాబాద్‌లోని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరించాలని కోరారు. 2019లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన హామీని అమలు చేయాలని మంత్రికి గుర్తు చేశారు. విలువైన ప్రభుత్వ ఆస్తిని స్క్రాప్‌గా మార్చకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### భారీ పెట్టుబడితో పునరుద్ధరణ

సుమారు 2,300 ఎకరాల్లో విస్తరించిన సీసీఐ ప్లాంట్‌కు ఏడాదికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం ఉందని కేటీఆర్ వివరించారు. ఈ పరిశ్రమను తిరిగి ప్రారంభించేందుకు దాదాపు రూ.2,000 కోట్ల పెట్టుబడి అవసరమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం చెరో రూ.250 కోట్ల వయబిలిటీ సపోర్ట్ అందిస్తే పరిశ్రమను మళ్లీ ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. సీసీఐ పునరుద్ధరణ జరిగితే దాదాపు ఆరు వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని ప్రతినిధి బృందం కేంద్రానికి వివరించింది. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఈ ఫ్యాక్టరీ కీలకంగా మారుతుందని పేర్కొంది. స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వెల్లడించింది.

### విశాఖ ఉక్కు తరహా ప్యాకేజీ కోరిన బీఆర్ఎస్

విశాఖపట్నం ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన తరహాలోనే ఆదిలాబాద్ సీసీఐకి కూడా ప్రత్యేక సహాయం అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమ పునరుద్ధరణకు కేంద్రం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సీసీఐ పునరుద్ధరణ జరిగే వరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. పరిశ్రమ ప్రారంభమైతే ఆదిలాబాద్ జిల్లాకు కొత్త పారిశ్రామిక ఊపు వస్తుందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు.

# ఓటర్లకు మరో అవకాశం



- సర్ గడువు పొడిగింపు!
- ఆగస్టు 3 వరకు నమోదు
- అక్టోబర్ 12న తుది జాబితా
- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) నమోదు ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 3 వరకు పొడిగించింది. ముందుగా ఈ నెల 24తో ముగియాల్సిన ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణకు అదనపు సమయం కల్పించింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అవగాహన లోపం కారణంగా నమోదు ప్రక్రియ మందగించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది.

### కొత్త షెడ్యూల్ ఇదే

రాజకీయ పార్టీలు, వివిధ ప్రజా సంఘాలు, ప్రజాప్రతినిధులు గడువు పొడిగించాలని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తులు చేశారు. ఈ వినతులను పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది. అక్టోబర్ 1ను అర్హత తేదీగా పరిగణిస్తూ ఓటర్ల వివరాల సవరణ చేపట్టనున్నట్లు స్పష్టం చేసింది. కొత్త షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే ఆగస్టు 3 వరకు కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ పనులు కూడా అదే తేదీలోగా పూర్తి కానున్నాయి. అనంతరం ఆగస్టు 10న రాష్ట్రవ్యాప్తంగా ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.

### అభ్యంతరాలకు నెల రోజుల గడువు

ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత కొత్త ఓటరు నమోదుతో పాటు పేర్లు, చిరునామా, ఇతర వివరాల్లో సవరణలకు అవకాశం కల్పించారు. ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు ప్రజలు క్లెయిమ్‌లు, అభ్యంతరాలు సమర్పించవచ్చు. అధికారులు వాటిని పరిశీలించి అక్టోబర్ 8లోగా పరిష్కరిస్తారు. అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కారం పూర్తయిన తర్వాత అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొత్తగా ఓటు హక్కు పొందేవారు, వివరాల్లో మార్పులు అవసరమైనవారు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది.

# విరుచుకుపడనున్న వర్షాలు

- 13 రాష్ట్రాలకు ఐఎండీ హెచ్చరిక!
- తెలంగాణ, ఏపీలో ఆవర్తనం ప్రభావం
- వేగంగా కదులుతున్న రుతుపవనాలు



దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు మరోసారి చురుగ్గా మారాయి. దీంతో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు భారీ వర్షాల హెచ్చరిక జారీ చేసింది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసింది. తెలంగాణ, ఏపీలోనూ భారీ వర్షాలకు ఛాన్స్ ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. దక్షిణాదివైపు రుతుపవనాలు మందగించినా బంగాళాఖాతంలో ఆవర్తనంతో వర్షాలు కురిసే అవకాశమిన్నట్టు తెలుస్తోంది.

### ఏ ప్రాంతాల్లో ప్రభావం?

ఢిల్లీతో పాటు ఉత్తర, మధ్య, తూర్పు భారతంలోని పలు రాష్ట్రాల్లో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. తక్కువ సమయంలోనే భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉండటంతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లే పరిస్థితులు ఏర్పడే అవకాశముందని తెలిపింది.


### వర్షాలకు కారణం ఇదే

నైరుతి రుతుపవనాలు మళ్లీ బలపడటంతో పాటు అల్పపీడన ప్రభావం, వాతావరణంలో తేమ శాతం పెరగడం వల్ల ఈ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ నిపుణులు వివరించారు. ఈ పరిస్థితుల కారణంగా రానున్న గంటల్లో ఉరుములు, మెరుపులు, బలమైన గాలులతో కూడిన వర్షాలు అనేక ప్రాంతాలను ప్రభావితం చేసే అవకాశముందని పేర్కొన్నారు.

### మరిన్ని వర్షాల సూచన

రానున్న రోజుల్లో కూడా పలు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో గాలుల వేగం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలు, విపత్తు నిర్వహణ శాఖలు ఇప్పటికే అప్రమత్తమయ్యాయి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాయి. ప్రజలు వాతావరణ శాఖ విడుదల చేసే తాజా హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ప్రాణాలతో వాంగ్‌చుక్ పోరాటం



- హైకోర్టు జోక్యం కోరుతూ పిటిషన్!
- 18వ రోజు దీక్ష, 9 కిలోల బరువు తగ్గుదల
- అత్యంత విషమంగా సీజేపీ నేత ఆరోగ్యం

ఒక పరీక్ష... లక్షల మంది విద్యార్థుల భవిష్యత్. ఒక అనుమానం... దేశ విద్యా వ్యవస్థపై నమ్మకానికి పెద్ద ప్రశ్న. ఆ ప్రశ్నకు సమాధానం కోసం ఇప్పుడు ఒక వ్యక్తి తన ప్రాణాలనే పణంగా పెట్టాడు. రోజు రోజుకు క్షీణిస్తున్న శరీరం, తగ్గిపోతున్న బరువు, వైద్యుల హెచ్చరికలు... అయినా వెనక్కి తగ్గని సంకల్పం. ఇది కేవలం సోనం వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కాదు. ప్రభుత్వ పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, విద్యార్థులకు న్యాయం, ప్రజాస్వామ్యంలో బాధ్యత కోరుతూ సాగుతున్న పోరాటం. ఒక వ్యక్తి ఆరోగ్యం కంటే పెద్దదిగా మారిన ఈ ఉద్యమం ఇప్పుడు దేశ మనస్సాక్షిని ప్రశ్నిస్తోంది. ప్రభుత్వం స్పందిస్తుందా? లేక ఈ పోరాటం మరింత విషాదంగా మారుతుందా అన్న ఆందోళన దేశవ్యాప్తంగా వ్యక్తమవుతోంది.
పర్యావరణ కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష 18వ రోజుకు చేరుకుంది. నీట్ పరీక్షలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 28 నుంచి జంతర్‌మంతర్ వద్ద ఆయన దీక్ష కొనసాగిస్తున్నారు. రోజురోజుకు ఆరోగ్యం క్షీణిస్తుండటంతో వైద్యులు 24 గంటల పాటు పర్యవేక్షిస్తున్నారు. పౌరసమాజ సంస్థలు, ప్రముఖులు, ప్రతిపక్ష నేతలు దీక్ష విరమించాలని కోరుతున్నా వాంగ్‌చుక్ మాత్రం తన నిర్ణయాన్ని మార్చలేదు.

### 9 కిలోల బరువు తగ్గింది

కాక్‌రోచ్ జనతా పార్టీ విడుదల చేసిన ఆరోగ్య బులెటిన్ ప్రకారం వాంగ్‌చుక్ బరువు ప్రస్తుతం 57.15 కిలోలకు పడిపోయింది. దీక్ష ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటికే 8.9 కిలోల బరువు తగ్గినట్లు వెల్లడించింది. ఒక్కరోజులోనే మరో 400 గ్రాములు తగ్గినట్లు తెలిపింది. రక్తంలో చక్కెర స్థాయి 80 మిల్లీగ్రాములు, రక్తపోటు 105/76గా నమోదైనట్లు పేర్కొంది. శరీరం తీవ్రంగా బలహీనపడినా మానసికంగా అప్రమత్తంగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

### 24 గంటల వైద్య పర్యవేక్షణ

మొదట్లో సాధారణ వైద్య పరీక్షలతో సరిపెట్టిన వైద్య బృందం ఇప్పుడు నిరంతర పర్యవేక్షణ చేపడుతోంది. గతంలో లడఖ్ అంశాలపై చేపట్టిన దీర్ఘకాల నిరాహార దీక్షల ప్రభావం కూడా ప్రస్తుతం ఆరోగ్యంపై కనిపిస్తున్నట్లు వైద్యులు భావిస్తున్నారు. ఇప్పటివరకు వాంగ్‌చుక్ కేవలం ఉప్పు కలిపిన నీళ్లు మాత్రమే తీసుకుంటున్నారు. శిరామార్గంలో ద్రవాలు కూడా అందించలేదు. ఎక్కువ సమయం తాత్కాలిక మంచంపైనే విశ్రాంతి తీసుకుంటున్నారు.


### ఢిల్లీ హైకోర్టులో అత్యవసర పిటిషన్

వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితి విషమిస్తున్న నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. మరో రెండు రోజులకు మించి ఆయన ప్రాణాలతో ఉండలేరని పిటిషన్‌లో పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, ద్రవ ఆహారం ద్వారా అవసరమైన పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు అందించాలని కోరారు. బలవంతపు ఆహారం ద్వారా అయినా ఆయన ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు కేంద్ర ప్రభుత్వ స్పందన కోరుతూ విచారణను మరుసటి రోజుకు వాయిదా వేసింది.

### ప్రభుత్వం స్పందించాలన్న డిమాండ్

శాంతియుతంగా నిరసన తెలియజేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని పిటిషనర్ వాదించారు. అలాంటి వ్యక్తి కళ్లముందే ఆకలితో ప్రాణాలు కోల్పోతే అది దేశానికే అవమానమని పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఆత్మహత్యకు ప్రేరేపించినట్లే అవుతుందని ఆరోపించారు. ఇదే సమయంలో జంతర్‌మంతర్ ప్రాంతంలోని అధిక శబ్దం తనకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తోందని వాంగ్‌చుక్ ఇటీవల వెల్లడించారు. లడఖ్ ప్రశాంత వాతావరణానికి అలవాటైన తనకు అక్కడి శబ్దాన్ని భరించడం కష్టంగా ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు కారణమవుతుండగా, ప్రభుత్వం వెంటనే చర్చలు ప్రారంభించాలని మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆస్తి వేలం వివాదం



- సుప్రీంకోర్టుకు బండ్ల గణేష్
- బ్యాంక్ చర్యలపై న్యాయ పోరాటం

### వివాదం ఎలా మొదలైంది?

హైదరాబాద్‌కు చెందిన శ్రీ పరమేశ్వర పౌల్ట్రీ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ తీసుకున్న రుణాలకు బండ్ల గణేష్, ఆయన కుటుంబ సభ్యులు తమ వ్యక్తిగత ఆస్తులను పూచీకత్తుగా తాకట్టు పెట్టారు. అనంతరం సంస్థపై కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సమయంలో సర్ఫేసీ చట్టం కింద యూనియన్ బ్యాంక్ తనఖా ఆస్తుల్లో ఒకదాన్ని వేలం వేసింది. ఈ చర్యను బండ్ల గణేష్ వ్యతిరేకించారు. వేలం ప్రక్రియను సవాలు చేస్తూ బండ్ల గణేష్ డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. డీఆర్టీ ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. వేలం ప్రక్రియ చెల్లదని ప్రకటిస్తూ ఆస్తిని తిరిగి యజమానులకు అప్పగించాలని ఆదేశించింది. వేలంలో ఆస్తిని కొనుగోలు చేసిన వ్యక్తికి చెల్లించిన మొత్తాన్ని వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని కూడా పేర్కొంది.

### హైకోర్టు తీర్పుపై అభ్యంతరం

డీఆర్టీ తీర్పును సవాలు చేస్తూ యూనియన్ బ్యాంక్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు డీఆర్టీ ఉత్తర్వులను రద్దు చేస్తూ బ్యాంక్ చర్యలను సమర్థించింది. దీంతో బండ్ల గణేష్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు చట్టపరమైన అప్పీల్ మార్గాన్ని పక్కనపెట్టి తీర్పు ఇచ్చిందని ఆయన పిటిషన్‌లో వాదించారు. బండ్ల గణేష్ పిటిషన్‌లో సర్ఫేసీ చట్టం, దివాలా చట్టం మధ్య ఉన్న న్యాయపరమైన సంబంధాలపై కీలక ప్రశ్నలు లేవనెత్తారు. వ్యక్తిగత గ్యారంటీ ఇచ్చిన వారి హక్కులు, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్ అధికార పరిధి, బ్యాంకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా బకాయిలు పూర్తిగా వసూలు చేసుకున్న తర్వాత కూడా వేలం ప్రయోజనాన్ని కొనసాగించడం చట్టబద్ధమేనా అనే అంశాలను ప్రస్తావించారు.

### కీలక అంశాలపై సుప్రీంలో విచారణ

వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద భారీ మొత్తం వసూలు చేసిన తర్వాత కూడా వేలం ద్వారా లాభం పొందడం అన్యాయమని ఆయన వాదించారు. మరోవైపు యూనియన్ బ్యాంక్, వేలం కొనుగోలుదారు ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేసి తమ వాదనలు వినకుండానే ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వవద్దని కోరారు. ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు బ్యాంకింగ్, దివాలా చట్టాలకు సంబంధించి కీలక ప్రభావం చూపే అవకాశం ఉందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దిక్సూచిలా నిలిచే రాయలసీమ గడ్డపై ఇప్పుడు ముందస్తు యుద్ధానికి తెరలేచింది. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగితే, సీమలో పెరిగే అదనపు స్థానాలు ఎవరికి వరం కానున్నాయి? కుప్పంపై పట్టు కోసం వైఎస్ జగన్ సర్వశక్తులూ ఒడ్డుతుంటే, జగన్ కంచుకోట పులివెందులను ముక్కలు చేసి అక్కడ పాగా వేయాలని నారా లోకేశ్ వ్యూహంగా ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా వేంపల్లి కేంద్రంగా టీడీపీ కొత్త జెండా ఎగురవేయాలని చూస్తుండటం కడప జిల్లాలో సెగలు పుట్టిస్తోంది. అటు బద్వేల్ వంటి రిజర్వ్‌డ్ స్థానాల్లో మారుతున్న సమీకరణాలు, ఇటు ప్రొద్దుటూరులో నేతల పోరు రాజకీయాలను రసవత్తరంగా మార్చాయి. అధికారం దక్కించుకోవాలంటే రాయలసీమలో సత్తా చాటాల్సిందేనని భావిస్తున్న అధినేతలు, కొత్త నియోజకవర్గాల ద్వారా వేస్తున్న ఎత్తుగడలేమిటో తెలియజేసే ప్రత్యేక కథనం!



# అధికారానికి.. ముఖద్వారం సీమ

- రాయలసీమ రాజకీయ రణక్షేత్రం
- పౌరుషాల గడ్డపై పదునైన వ్యూహాలు
- సీమలో మారుతున్న సమీకరణాలు
- నియోజకవర్గాల విభజనతో కొత్త ట్విస్ట్
- కుప్పం, పులివెందులలో కొత్త రణం!





### సీమ రాజకీయం: పౌరుషాల గడ్డ.. పాలకుల అడ్డా

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో రాయలసీమది ఒక ప్రత్యేకమైన స్థానం. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచే ఎక్కువమంది ముఖ్యమంత్రులు ఎన్నికై సమైక్య రాష్ట్రంతో పాటు ఇప్పటి నవ్యాంధ్రకు సారథులుగా పరిపాలన చేశారు. చరిత్రలో పౌరుషాల గడ్డగా కీర్తించదగిన సీమలో రోషాలు, పౌరుషాలు పిలిస్తే పలుకుతాయి. ధైర్యానికి, రాజసానికి పురిటిగడ్డ అయిన ఈ ప్రాంతంలో రాజకీయాలు ఎప్పుడూ 'నువ్వానేనా' అన్నట్టుగా సాగుతుంటాయి. చరిత్రను తిరగేస్తే పాలెగాళ్లు అనబడే శౌర్యవంతులు క్రమంగా ఫ్యాక్షనిస్టులుగా మారి రాజ్యాధికారాన్ని దక్కించుకున్నారు. ఒకనాడు ప్రైవేటు సైన్యాలతో రచ్చ చేసిన ఫ్యాక్షన్ ఆధిపత్యాలే పల్లెలు మొదలుకొని పట్టణాల దాకా రాజ్యమేలాయి. చిత్తూరులోని కొంత భాగం మినహాయిస్తే కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఫ్యాక్షన్ రాజకీయాలు విచ్చలవిడిగా సాగాయి. వర్గాలు, గొడవలు, హత్యలు, ప్రతీకారాలు వంటి వ్యవహారాల నుంచే నేటి తరం ప్రజాప్రతినిధులు పుట్టుకొచ్చారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రాయలసీమ నేతలే ముఖ్యమంత్రులుగా చెలామణి అవుతుండటం గమనార్హం.

### సీఎంల ఖిల్లా: రాయలసీమ అందించిన దిగ్గజ నేతలు

ఏపీకి ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో నీలం సంజీవరెడ్డి, దామోదరం సంజీవయ్య, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి వంటి వారంతా సీమ జిల్లాల నుంచి వచ్చిన వారే. రెండుసార్లు సీఎం అయిన నందమూరి తారక రామారావు సైతం సీమ దత్తపుత్రుడిగా చెప్పుకుంటూ హిందూపురం, తిరుపతి నుంచి ఎన్నికయ్యారు. పీవీ నరసింహారావు నంద్యాల లోక్‌సభ నుంచి ఎన్నికై దేశ ప్రధాని అయ్యారు. కర్నూలు నుంచి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రెండుసార్లు, చిత్తూరు నుంచి చంద్రబాబు నాలుగుసార్లు, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సమైక్య రాష్ట్ర చివరి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా నుంచి ఒకే కుటుంబానికి చెందిన తండ్రీకొడుకులు వైఎస్ఆర్, జగన్ ముఖ్యమంత్రులుగా వ్యవహరించారు. ప్రస్తుతం సీమ బిడ్డ చంద్రబాబు కుప్పం నుంచి గెలిచి ముఖ్యమంత్రిగా ఉంటే, పులివెందుల నుంచి గెలిచిన జగన్ ప్రతిపక్ష నేతగా సవాళ్లు విసురుతున్నారు. అనేక పోరాటాలు, వ్యూహాలకు ప్రతిబింబంగా నిలిచిన రాయలసీమ తనదైన ప్రత్యేకతను చాటుతోంది.

### నియోజకవర్గాల పునర్విభజన: సీమలో పెరగనున్న అసెంబ్లీ స్థానాలు

వచ్చే 2029 ఎన్నికల నాటికి రాయలసీమలో రాజకీయాలు మరింత రసవత్తరంగా మారనున్నాయి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏపీలో సీట్లు పెరిగే అవకాశం ఉండటం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 175 నియోజకవర్గాలు ఉండగా, అవి దాదాపు 263 స్థానాలకు చేరుకోవచ్చని అంచనా. ఒకవేళ మహిళా బిల్లు పాస్ కాకున్నా, పునర్విభజన చట్టం ప్రకారం ఒక్కో పార్లమెంటు పరిధిలో రెండు స్థానాల చొప్పున సుమారు 225 స్థానాలకు పెంచాల్సి ఉంటుంది. దీనివల్ల రాయలసీమలో 14 సీట్లు పెరిగే అవకాశం ఉంది. జనాభా ఆధారంగా డిలిమిటేషన్ జరిగితే ఈ సంఖ్య మరింత పెరగవచ్చు. ముఖ్యంగా చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు, జగన్ ఇలాకా కడప జిల్లాల్లో ఈ ప్రక్రియ రాజకీయ సెగలు పుట్టిస్తోంది. ఉమ్మడి చిత్తూరులోని కుప్పంపై పట్టు కోసం గత ఎన్నికల్లో వైసీపీ తీవ్రంగా ప్రయత్నించినా చంద్రబాబు వరుస విజయాలకు బ్రేక్ వేయలేకపోయింది. అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో సాగిన కుప్పం రాజకీయం వైసీపీకి కొంత ప్రతికూల ఫలితాలను ఇచ్చింది.

### 2029 వ్యూహాలు: అధికార, ప్రతిపక్షాల మధ్య ఆధిపత్య పోరు

2024 ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, 2029 నాటికి పెరిగే సీట్లలో ధీటైన నాయకులను నిలబెట్టడంపై రెండు పార్టీలు దృష్టి సారించాయి. వైసీపీని తుడిచిపెట్టాలని టీడీపీ, మళ్ళీ అధికారం దక్కించుకోవాలని వైసీపీ ఇప్పటి నుంచే కసరత్తు చేస్తున్నాయి. రాయలసీమలోని 52 నియోజకవర్గాలు... డిలిమిటేషన్ తర్వాత మరో 12 నుండి 14 వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు వంటి ప్రధాన కేంద్రాల్లో అర్బన్, రూరల్ నియోజకవర్గాల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. పులివెందుల, కుప్పం, హిందూపురం, తిరుపతి వంటి కీలక స్థానాలు విభజనకు గురవుతాయా అనే చర్చ జరుగుతోంది. కుప్పంను రెండుగా విభజిస్తే అక్కడ బలమైన నాయకత్వంతో భవిష్యత్తులో మరింత పట్టు సాధించాలని టీడీపీ భావిస్తోంది. కుప్పంకు దగ్గరలోని మండలాలను కలిపి కొత్త నియోజకవర్గం ఏర్పాటు చేయడం ఆ పార్టీ వ్యూహం.

### పులివెందుల చీలిక: వేంపల్లి కేంద్రంగా టీడీపీ పదునైన ఎత్తుగడలు

జగన్ సొంతగడ్డ పులివెందులను సైతం రెండుగా చీల్చే అవకాశం ఉన్నట్లు సంకేతాలు వస్తున్నాయి. పులివెందుల నియోజకవర్గంలో వేంపల్లి ప్రస్తుతం ప్రధాన కేంద్రంగా ఉంది. ఇక్కడ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నాయకత్వంలో ఆ పార్టీ పట్టు పెంచుకుంటోంది. వేంపల్లిని కొత్త అసెంబ్లీ స్థానంగా చేస్తే అక్కడ పసుపు జెండా ఎగురవేయాలని టీడీపీ భావిస్తోంది. పులివెందుల గడ్డపై వైఎస్ కుటుంబాన్ని ఓడించడం కష్టమైనా, వేంపల్లిలో గెలిచి ఆ సంతృప్తిని పొందాలన్నది నారా వారి వ్యూహంగా కనిపిస్తోంది. ఇటీవల పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో కూటమి విజయం సాధించడం జగన్‌కు మింగుడుపడని విషయంగా మారింది. ఆ ఎన్నికల సమయంలో వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్ కావడం, పోలింగ్ ముగిసే వరకు ఆయనను పోలీసులు తిప్పడం వంటి ఘటనలు వైసీపీని ముందు జాగ్రత్తగా మేల్కొలిపాయి. అందుకే రాబోయే అసెంబ్లీ ఎన్నికలను ఇరు పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి.

### లోకేష్ సారథ్యం: కడప జిల్లాను కొల్లగొట్టడమే లక్ష్యం

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు కంటే ఎక్కువగా నారా లోకేశ్ కడప రాజకీయంపై దృష్టి సారించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కడపలో వైసీపీకి స్థానం లేకుండా చేయాలన్నది టీడీపీ ప్రధాన లక్ష్యం. 2024 ఎన్నికల్లో కడపలోని 10 స్థానాల్లో ఏడింటిని కూటమి కైవసం చేసుకోగా, వైసీపీ కేవలం మూడు స్థానాలకే పరిమితమైంది. ఆ మిగిలిన మూడింటిని కూడా కొల్లగొట్టాలని టీడీపీ అడుగులు వేస్తోంది. కడప రూరల్, ప్రొద్దుటూరు నుంచి కొత్త నియోజకవర్గాలతో పాటు వేంపల్లి, లక్కిరెడ్డిపల్లి, పోరుమామిళ్ల వంటి స్థానాలు ఏర్పడతాయని అంచనా. కడప రెండుగా చీలితే ఒక స్థానంలో ముస్లిం మైనారిటీలకు, మరో స్థానంలో రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత లభించే అవకాశం ఉంది.



### ప్రొద్దుటూరు రాజకీయం: నేతల మధ్య పెరిగిన పోటీ

జిల్లాలో భిన్నమైన రాజకీయం నడిచే ప్రొద్దుటూరులో నియోజకవర్గ విభజన జరిగితే పోటీ మరింత తీవ్రం కానుంది. ఇక్కడ పదవులు తక్కువైనా, నేతలు మాత్రం లెక్కకు మించి ఉంటారు. ఒకరికి ఒకరు తీసిపోని విధంగా రాజకీయాలు చేయడంలో వీరు దిట్టలు. మరోవైపు పులివెందుల నుంచి పుట్టే వేంపల్లి స్థానంలోనూ పోటీదారుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. పులివెందులలో జగన్‌ను ఢీకొనడం కష్టమన్న సర్వేల నేపథ్యంలో, వేంపల్లిలో పట్టు సాధించి విజయం నమోదు చేయాలని టీడీపీ పక్కా ప్లాన్‌తో ఉంది. నారా కుటుంబం వేంపల్లిపై ప్రత్యేక ఫోకస్ పెట్టడానికి కారణం ఇదే. పులివెందులలో విజయావకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ, వేంపల్లి ద్వారా వైసీపీ కోటలో పగుళ్లు సృష్టించవచ్చని వారి అంచనా.

### సామాజిక సమీకరణాలు: ఎస్సీ స్థానాల మార్పుపై ఉత్కంఠ

సీట్ల పెంపు ప్రభావం సామాజిక సమీకరణాలపై కూడా పడే అవకాశం ఉంది. కొత్త నియోజకవర్గాల వల్ల దళితులు, మైనారిటీలకు మరిన్ని అవకాశాలు రావచ్చని భావిస్తున్నారు. కడప జిల్లాలోని బద్వేలు, రైల్వే కోడూరు ఎస్సీ స్థానాల స్థితిగతుల్లో మార్పులు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. రైల్వే కోడూరు ఎస్సీ రిజర్వ్‌డ్ గానే కొనసాగినప్పటికీ, బద్వేలును జనరల్ కేటగిరీకి మార్చవచ్చనే పుకార్లు షికారు చేస్తున్నాయి. దీనివల్ల రెండు పార్టీల నుంచి కొత్త నాయకత్వాలు రంగంలోకి వస్తున్నాయి. వైసీపీ నుంచి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి బావమరిది విశ్వనాథరెడ్డి అభ్యర్థిగా నిలబడాలని చూస్తున్నారు. గోవిందరెడ్డి తన కుమారుడిని కూడా రాజకీయాల్లోకి తెచ్చే ఆలోచనలో ఉన్నారు. ఈ మార్పులు బద్వేలు రాజకీయాలను కొత్త మలుపు తిప్పనున్నాయి.

### బద్వేలు రణం: కొత్త తరం నేతల ఆధిపత్య పోరు

టీడీపీలో బద్వేలు స్థానం కోసం తీవ్రమైన పోటీ నెలకొంది. వీరారెడ్డి వారసుడిగా రితీష్ రెడ్డి పోటీ పడుతుండగా, డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఆయనకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. బద్వేలు ఇంచార్జ్ పదవిని చేజిక్కించుకోవాలని సూర్యనారాయణ రెడ్డి నియోజకవర్గంలో పర్యటిస్తూ తనదైన కేడర్‌ను తయారు చేసుకుంటున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ ఏకచత్రాధిపత్యానికి బ్రేక్ వేయాలని ఆయన పట్టుదలతో ఉన్నారు. ఒకవేళ నియోజకవర్గాల విభజనలో పోరుమామిళ్ల కొత్త స్థానంగా ఏర్పడితే, రితీష్, సూర్యనారాయణ రెడ్డిలలో ఒకరికి అక్కడ అవకాశం ఇచ్చి పార్టీలో సమన్యాయం చేయవచ్చని అధిష్టానం ఆలోచిస్తోంది. మొత్తం మీద రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో చిత్తూరు, కడప అత్యంత కీలకంగా మారనున్నాయి.

### చంద్రబాబు సంకల్పం: కడపలో పసుపు జెండా రెపరెపలు

నారా కుటుంబం ప్రస్తుతం కడప జిల్లాపై పూర్తిస్థాయిలో పట్టు బిగించాలని నిశ్చయించుకుంది. ఉమ్మడి కడప జిల్లాలో అదనంగా ఏర్పడే నియోజకవర్గాలను తమ ఖాతాలో వేసుకోవాలని టీడీపీ ఉవ్విళ్లూరుతోంది. జగన్‌కు సొంత జిల్లాలో పట్టు లేకుండా చేయాలని చంద్రబాబు, లోకేశ్ పట్టుదలతో పని చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు జిల్లాలో పర్యటించిన వారు కేడర్‌కు దిశానిర్దేశం చేశారు. కడప అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఇక్కడి ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. నారా లోకేశ్ తన టీంను మరింత పటిష్టం చేసుకుంటూ, రాబోయే ఎన్నికల్లో కడపలో టీడీపీ జెండాను పాతడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. సీమ రాజకీయాల్లో ఈ మార్పులు వచ్చే ఎన్నికల్లో ఏ మలుపు తిరుగుతాయో చూడాలి.

### సీమ తీర్పు: ఎవరిది వ్యూహం.. ఎవరిది విజయం?

రాయలసీమ కేవలం ఒక ప్రాంతం కాదు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే పవర్ హౌస్. రానున్న నియోజకవర్గాల పునర్విభజన ఈ గడ్డపై సరికొత్త అధికార సమరానికి నాంది పలకబోతోంది. కుప్పం కోటను కాపాడుకుంటూనే పులివెందుల గడప దాటి వైఎస్ఆర్ కంచుకోటలో పాగా వేయాలని లోకేశ్ భావిస్తుంటే, పట్టు కోల్పోయిన చోట తిరిగి ప్రాభవం చాటాలని జగన్ తహతహలాడుతున్నారు. కొత్తగా ఏర్పడే ప్రతి నియోజకవర్గం ఒక కొత్త యుద్ధ క్షేత్రమే. అటు నారా వారి వ్యూహాలు, ఇటు వైఎస్ఆర్ వారసత్వ పోరాటాల మధ్య సీమ ఓటరు ఎటు మొగ్గు చూపుతారన్నదే ఇప్పుడు మిగిలిన ప్రశ్న. పౌరుషాల గడ్డపై సాగుతున్న ఈ ఆధిపత్య పోరులో అంతిమ విజేత ఎవరో కాలమే నిర్ణయించాలి!



## ఏడాదికి రెండుసార్లు గడియారం మార్పు
# ఇక చరిత్రేనా?

- అమెరికా నిర్ణయం వెనుక అసలు కారణమిదే!

అమెరికాలో ప్రతి ఏడాది రెండుసార్లు గడియారాల సమయాన్ని మార్చే విధానానికి ముగింపు పలికే దిశగా కీలక అడుగు పడింది. 'సన్‌షైన్ ప్రొటెక్షన్ యాక్ట్'కు అమెరికా ప్రతినిధుల సభ 308117 ఓట్ల తేడాతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లు ఇప్పుడు సెనేట్ ముందుకు వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం లభిస్తే అధ్యక్షుడి సంతకం తర్వాత చట్టంగా అమల్లోకి వస్తుంది. దశాబ్దాలుగా కొనసాగుతున్న గడియారాల మార్పు విధానానికి తెరపడే అవకాశం ఏర్పడింది.



### డేలైట్ సేవింగ్ అంటే ఏమిటి?

డేలైట్ సేవింగ్ టైమ్ అంటే వసంతకాలంలో గడియారాలను ఒక గంట ముందుకు మార్చడం. శరదృతువు అంటే సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ ముగిసిన తర్వాత మళ్లీ ఒక గంట వెనక్కు తీసుకురావడం. ఈ విధానం వల్ల సాయంత్రం ఎక్కువసేపు వెలుతురు లభిస్తుంది. అమెరికాలో మొదటిసారి 1918లో ఈ విధానాన్ని ప్రవేశపెట్టారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత కూడా విద్యుత్ ఆదా, సహజ వెలుతురు వినియోగం కోసం దీనిని కొనసాగించారు. ప్రస్తుతం హవాయి రాష్ట్రం, అరిజోనాలోని చాలా ప్రాంతాలు మాత్రం ఈ విధానాన్ని పాటించడం లేదు.

### శాశ్వతం చేయాలనడానికి కారణాలివే

గడియారాలను తరచూ మార్చడం వల్ల ప్రజల నిద్రకు అంతరాయం కలుగుతోందని మద్దతుదారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాలు, కార్యాలయాల్లో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉంటుందని వాదిస్తున్నారు. సాయంత్రం ఎక్కువ వెలుతురు ఉంటే కుటుంబాలు బయట ఎక్కువ సమయం గడపగలవని, వ్యాపారాలకు కూడా లాభం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. ఏడాదికి రెండుసార్లు సమయం మార్చాల్సిన అవసరం లేకపోవడం వల్ల ప్రజలకు సమయం, ఖర్చు కూడా ఆదా అవుతుందని వైట్ హౌస్ పేర్కొంది.

### ఎందుకు వ్యతిరేకత వ్యక్తమవుతోంది?

శాశ్వత డేలైట్ సేవింగ్ అమల్లోకి వస్తే శీతాకాలంలో సూర్యోదయం చాలా ఆలస్యంగా జరుగుతుందని విమర్శకులు చెబుతున్నారు. దీంతో పిల్లలు చీకట్లోనే పాఠశాలలకు వెళ్లాల్సి వస్తుందని, ఉద్యోగులు కూడా చీకట్లోనే విధులకు బయలుదేరాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉదయం 9 గంటల వరకు కూడా వెలుతురు రాకపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

### భారత్‌లో ఎందుకు లేదు?

భారత్‌లో డేలైట్ సేవింగ్ టైమ్ అమలు చేయడం లేదు. దీనికి ప్రధాన కారణం దేశ భౌగోళిక స్థానం. భూమధ్యరేఖకు సమీపంలో ఉండటంతో ఏడాది పొడవునా పగలు, రాత్రి వ్యవధిలో పెద్దగా మార్పు ఉండదు. గడియారాలను మార్చడం వల్ల కలిగే ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని నిపుణులు భావిస్తున్నారు. రైల్వేలు, రవాణా వ్యవస్థల నిర్వహణ కూడా క్లిష్టంగా మారే అవకాశం ఉంది. అందుకే భారత ప్రభుత్వం భారత ప్రామాణిక కాలాన్నే కొనసాగిస్తూ వస్తోంది. ప్రస్తుతం అమెరికాలో మాత్రం డేలైట్ సేవింగ్ విధానాన్ని శాశ్వతం చేసే అంశం దేశవ్యాప్తంగా విస్తృత చర్చకు దారితీసింది.

## అమెరికాలో ఇక
# నో టైమ్ చేంజ్

- దిగువ సభ కీలక బిల్లు ఆమోదం!
- ఏడాదికి రెండుసార్లు గడియారాల మార్పుకు గుడ్‌బై?

అమెరికాలో ప్రతి ఏడాది రెండుసార్లు గడియారాల సమయాన్ని మార్చే విధానానికి ముగింపు పలికే దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డేలైట్ సేవింగ్ టైమ్‌ను శాశ్వతంగా అమలు చేయాలని ప్రతిపాదించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభ భారీ మెజారిటీతో ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 308 మంది సభ్యులు ఓటు వేయగా, 117 మంది వ్యతిరేకించారు. ఈ నిర్ణయానికి వైట్ హౌస్ కూడా మద్దతు ప్రకటించింది. ఇప్పుడు ఈ బిల్లు సెనేట్ ఆమోదం పొందితేనే చట్టంగా అమల్లోకి వస్తుంది.

### డేలైట్ సేవింగ్ అంటే ఏమిటి?

అమెరికాలో వసంతకాలం నుంచి శరదృతువు... సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ సమయంలో గడియారాలను సాధారణ సమయం కంటే గంట ముందుకు మార్చే విధానాన్నే డేలైట్ సేవింగ్ టైమ్ అంటారు. దీంతో సాయంత్రం ఎక్కువసేపు వెలుతురు లభిస్తుంది. ప్రస్తుతం ప్రతి ఏడాది గడియారాలను ముందుకు, వెనక్కు మార్చాల్సి వస్తోంది. కొత్త బిల్లు అమల్లోకి వస్తే ఈ మార్పులు అవసరం ఉండవు. అయితే రాష్ట్రాలు కోరుకుంటే ఈ విధానం నుంచి మినహాయింపు పొందే అవకాశం కూడా ఉంటుంది.

### మద్దతుదారుల వాదన

ఈ బిల్లును ప్రవేశపెట్టిన నాయకులు గడియారాలను ఏడాదికి రెండుసార్లు మార్చడం ప్రజలకు అనవసర ఇబ్బందులు కలిగిస్తోందని పేర్కొన్నారు. సాయంత్రం ఎక్కువ వెలుతురు ఉంటే కుటుంబాలు బయట ఎక్కువ సమయం గడపగలవని, చిన్న వ్యాపారాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజల్లో కూడా ఈ మార్పుకు మంచి మద్దతు ఉందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన సర్వేలో ఎక్కువ మంది అమెరికన్లు డేలైట్ సేవింగ్ టైమ్‌ను శాశ్వతంగా కొనసాగించాలని కోరినట్లు వెల్లడైంది.

### వ్యతిరేకుల ఆందోళన

ఈ బిల్లుపై కొందరు సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శీతాకాలంలో ఉదయం ఎక్కువసేపు చీకటి ఉండటం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని హెచ్చరించారు. పిల్లలు చీకట్లోనే పాఠశాలలకు వెళ్లాల్సి వస్తుందని, రోడ్డు ప్రమాదాల ముప్పు కూడా పెరగొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ అంశాన్ని మరింత లోతుగా పరిశీలించాలని సూచించారు.

### ఇప్పుడు సెనేట్ నిర్ణయమే కీలకం

ప్రతినిధుల సభ ఆమోదించిన ఈ బిల్లు ఇప్పుడు అమెరికా సెనేట్ ముందుకు వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం లభిస్తే అధ్యక్షుడు సంతకం చేసిన వెంటనే చట్టంగా మారుతుంది. గతంలో కూడా ఇలాంటి బిల్లు సెనేట్ ఆమోదం పొందినా ప్రతినిధుల సభలో నిలిచిపోయింది. ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అమెరికాలో సమయ మార్పుల విధానానికి శాశ్వత ముగింపు పలికే అవకాశంపై ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# 100 శాతం టారిఫ్స్ ముప్పు

- ఇండియాకు అమెరికా ఝలక్
- భారత్‌పై యూఎస్ సెనేటర్ల కొత్త బిల్లు!
- రష్యా చమురు కొంటే ఇక అంతే సంగతులు



అమెరికా తాజాగా తీసుకొచ్చిన 100 శాతం టారిఫ్‌ల బిల్లు భారత్‌పై మరోసారి ఒత్తిడి రాజకీయాలకు తెరలేపిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం వెనుక వ్యూహాత్మక ఉద్దేశాలున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రష్యా నుంచి సహజ వాయువు కొనుగోలు చేస్తున్న కొన్ని యూరప్ దేశాలకు మినహాయింపులు ఇవ్వడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శకులు అంటున్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్-అమెరికా వాణిజ్య సంబంధాలపై ప్రభావం పడే అవకాశముండటంతో పాటు, ఇంధన భద్రత విషయంలో న్యూఢిల్లీపై ఒత్తిడి పెంచే ప్రయత్నంగా కూడా పలువురు విశ్లేషకులు దీన్ని చూస్తున్నారు.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై 100 శాతం దిగుమతి సుంకాలు విధించాలని అమెరికా సెనేటర్లు కొత్త బిల్లును ప్రవేశపెట్టారు. ఈ జాబితాలో భారత్, చైనా, స్లోవేకియా, హంగేరీ, అజర్‌బైజాన్ ఉన్నాయి. రిపబ్లికన్, డెమొక్రటిక్ పార్టీలకు చెందిన సభ్యులు కలిసి ఈ బిల్లును రూపొందించారు. రష్యా యుద్ధానికి ఆర్థికంగా మద్దతు అందిస్తున్న దేశాలపై ఒత్తిడి పెంచడమే దీని ప్రధాన ఉద్దేశమని సెనేటర్లు తెలిపారు.

### యూరప్ దేశాలకు మినహాయింపు

డెమొక్రటిక్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటాల్ ప్రకారం ఇది కేవలం టారిఫ్‌ల బిల్లు మాత్రమే కాదు. రష్యా ఇంధన రంగం, ఆర్థిక వ్యవస్థ, రక్షణ పరిశ్రమ, ప్రముఖ వ్యాపారవేత్తలు, అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై కూడా కఠిన ఆంక్షలు విధించేలా దీనిని రూపొందించారు. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని బలహీనపరచడమే ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. రష్యా నుంచి సహజ వాయువు కొనుగోలు చేస్తున్న 15 యూరప్ దేశాలకు మాత్రం ఈ బిల్లులో మినహాయింపు కల్పించారు. ఆయా దేశాలు ఇప్పటికే రష్యాపై ఆధారాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటున్నాయని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న గ్యాస్ పరిమాణం కూడా చాలా తక్కువగా ఉందని సెనేటర్లు పేర్కొన్నారు. అందుకే వాటిపై ఈ సుంకాలు వర్తించవని స్పష్టం చేశారు.

### 500 శాతం నుంచి 100 శాతానికి తగ్గింపు

ఈ బిల్లు తొలి ముసాయిదాలో రష్యా చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై 500 శాతం సుంకం విధించాలని ప్రతిపాదించారు. తరువాత దానిని 100 శాతానికి తగ్గించారు. అవసరమైన పరిస్థితుల్లో మినహాయింపు ఇచ్చే అధికారాన్ని కూడా పరిమిత స్థాయిలో ఉంచారు. బిల్లు ఆమోదం పొందితే భౌగోళిక రాజకీయ ఒత్తిడి కోసం అమెరికా కాంగ్రెస్ నేరుగా సుంకాలను ఉపయోగించే తొలి చట్టంగా ఇది నిలవనుంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదన బిల్లు రూపంలో మాత్రమే ఉంది. ఇది చట్టంగా మారాలంటే అమెరికా కాంగ్రెస్‌లోని అవసరమైన దశలను దాటాలి. అనంతరం అధ్యక్షుడి ఆమోదం కూడా పొందాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఇది అమల్లోకి రాలేదు. అయితే బిల్లు చుట్టూ జరుగుతున్న చర్చలు అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన కొనుగోళ్లపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్‌తో సహా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై అమెరికా వైఖరి మరింత కఠినంగా మారుతున్న సంకేతంగా ఈ బిల్లును పరిగణిస్తున్నారు.

# గోల్కొండ బోనాలకు సీఎం రేవంత్‌కు ఆహ్వానం

- మహంకాళి అమ్మవారి ఉత్సవాలకు ఆహ్వాన పత్రం

ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో గోల్కొండలోని శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయ బోనాల వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని ఆలయ ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ ఈవో, ప్రధాన పూజారులు, ధర్మకర్తల మండలి సభ్యులు కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే గోల్కొండ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆలయ ప్రతినిధులు తెలిపారు.



# ఏపీలో భూ రికార్డులకు టెక్నాలజీ కవచం

- వివాదాలకు శాశ్వత చెక్!
- భూ భద్రతకు డిజిటల్ అడుగు
- పారదర్శక సేవలే లక్ష్యం
- భూ యజమానులకు భరోసా



అమరావతి: భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. గత రెండేళ్లలో రెవెన్యూ శాఖలో 40కి పైగా సంస్కరణలు అమలు చేసింది. బ్లాక్‌చెయిన్ ద్వారా భూ రికార్డులను భద్రపరచడం, రెవెన్యూ-రిజిస్ట్రేషన్ శాఖలను రియల్‌టైమ్‌లో అనుసంధానం చేయడం, ఆటోమేటిక్ మ్యుటేషన్, ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ఈకేవైసీ, భూమి లాకింగ్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. డ్రోన్లు, CORS సాంకేతికతతో రీసర్వే నిర్వహిస్తూ పాత భూ రికార్డులను డిజిటలైజ్ చేస్తోంది.

### సులభతర రెవెన్యూ సేవలు

ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ద్వారా తక్కువ సమయంలోనే రిజిస్ట్రేషన్ పూర్తిచేసి డాక్యుమెంట్లను వాట్సాప్ ద్వారా అందిస్తున్నారు. ఎన్ఆర్ఐల కోసం వీడియో ఈకేవైసీ, రెవెన్యూ ధృవపత్రాల ఆన్‌లైన్ జారీ, డిజిటల్ సంతకాలతో సేవలను వేగవంతం చేశారు. "మన మిత్ర" వాట్సాప్ వేదిక ద్వారా 26 రకాల రెవెన్యూ సేవలు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో ఏఐ సహా మరిన్ని ఆధునిక సాంకేతికతలను ప్రవేశపెట్టి భూ రికార్డులకు శాశ్వత భద్రత, అవినీతి రహిత రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.




# బ్రిక్స్ అతిథులకు రేవంత్ ఆతిథ్యం

- ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఘన విందు

హైదరాబాద్‌లో జరుగుతున్న 12వ బ్రిక్స్ కార్మిక, ఉపాధి శాఖల మంత్రుల సదస్సు సందర్భంగా ఫలక్‌నుమా ప్యాలెస్‌లో కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన విందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దక్షిణాఫ్రికా, ఇండోనేషియా, చైనా, రష్యా, ఇరాన్, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రెజిల్ దేశాల మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. ఈ విందులో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, సహాయ మంత్రి శోభా కరంద్లాజే, రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు హాజరై అతిథులను ఆహ్వానించారు. బ్రిక్స్ సదస్సు ద్వారా హైదరాబాద్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభిస్తోందని అధికారులు పేర్కొన్నారు.

## ప్రజాదర్బార్‌లో వినతుల వెల్లువ

- సమస్యల పరిష్కారానికి లోకేశ్ హామీ



కడప జిల్లా మైలవరం మండలం కరమలవారిపల్లిలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 91వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన మంత్రి, వివిధ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించి అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణ శాఖలో ఖాళీగా ఉన్న 520 డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ఏఈ పోస్టులను భర్తీ చేయాలని హౌసింగ్ ఏఈ, ఎంఐసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అలాగే మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న లైబ్రరీ సెస్ నిధులను విడుదల చేయాలని, ఆలస్యమైన సెస్‌పై సర్వీస్ ట్యాక్స్ మినహాయింపు కల్పించాలని జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం కోరింది. కడప జవహర్ బాలభవన్ సిబ్బందికి టైమ్ స్కేల్ అమలు చేయాలని కూడా వినతి అందింది. ప్రతి అర్జీని సానుకూలంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.

# పీవోకేలో ప్రజా ఆగ్రహం

- ఇప్పుడైనా ఆలోచించండి
- పాకిస్తాన్ అసలు రంగు చూడండి
- ప్రపంచ దేశాలకు భారత్ విజ్ఞప్తి
- ఆందోళనలపై భారత్ విమర్శలు



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్... పీవోకేలో ప్రజా ఆందోళనలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ... జేఏఏసీ ఇచ్చిన లాంగ్ మార్చ్ పిలుపుకు ముందు పలు జిల్లాల్లో నిరసనలు జరిగాయి. గత నెల నుంచి వివిధ సమస్యలపై ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. తాజాగా సుధ్నోటి, మతియాల్ మేరా ప్రాంతాల్లో జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడినట్లు, ప్రాణనష్టం కూడా సంభవించినట్లు భారత వర్గాలు పేర్కొన్నాయి.

### మహిళలు, చిన్నారులపై దౌర్జన్యమా?

పీవోకేలో కొనసాగుతున్న నిరసనలకు పాకిస్థాన్ పాలనలోని దశాబ్దాల దోపిడీ, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన, పరిపాలనా అణచివేతే ప్రధాన కారణమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన బదులు పాకిస్థాన్ బలప్రయోగానికి పాల్పడుతోందని ఆరోపించారు. పోలీసుల చర్యల్లో మహిళలు, చిన్నారులు కూడా లక్ష్యంగా మారుతున్నారని భారత్ పేర్కొంది. ఆహారం, మందుల సరఫరాను అడ్డుకోవడం, ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడం, నిరాయుధ ప్రజలపై ప్రాణాంతక బలప్రయోగం చేయడం వంటి చర్యలు పరిస్థితిని మరింత విషమం చేస్తున్నాయని తెలిపింది. ఈ ఘటనల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

### ప్రపంచ దేశాలకు భారత్ విజ్ఞప్తి

పాకిస్థాన్ చర్యలను అంతర్జాతీయ సమాజం తీవ్రంగా పరిగణించాలని భారత్ కోరింది. పీవోకేలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్‌ను పూర్తిగా జవాబుదారీ చేయాలని విదేశాంగ శాఖ విజ్ఞప్తి చేసింది. అక్కడి ప్రజలపై జరుగుతున్న అణచివేతను ప్రపంచ దేశాలు గమనించాలని కూడా పిలుపునిచ్చింది. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ పలు కీలక డిమాండ్లతో ఉద్యమాన్ని కొనసాగిస్తోంది. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని కోరుతోంది. తమ 38 అంశాల డిమాండ్ పత్రాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతోంది. భద్రతా దళాల అణచివేత చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తోంది. ఈ డిమాండ్లపై ఇచ్చిన గడువు ముగియడంతో జూలై 15న ముజఫరాబాద్‌కు లాంగ్ మార్చ్‌కు పిలుపునిచ్చింది. ఈ పరిణామాల మధ్య పీవోకే పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అసలు ఎలా మొదలైంది?

- పీవోకేలో ప్రజా తిరుగుబాటు
- ఆర్థిక సమస్యలతో ఉద్యమం
- రాజకీయ హక్కులే లక్ష్యం

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్...పీవోకేలో గత కొంతకాలంగా ప్రజా ఆందోళనలు తీవ్రరూపం దాల్చాయి. 2023లో ఏర్పడిన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ... జేఏఏసీ ఈ ఉద్యమానికి నాయకత్వం వహిస్తోంది. విద్యుత్ చార్జీల పెంపు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఆర్థిక ఇబ్బందులకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలు ఇప్పుడు రాజకీయ హక్కుల కోసం జరిగే పెద్ద ఉద్యమంగా మారాయి. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని జేఏఏసీ ఆరోపిస్తోంది.

### జేఏఏసీ ప్రధాన డిమాండ్లు

జేఏఏసీ మొత్తం 38 డిమాండ్లతో ఉద్యమాన్ని కొనసాగిస్తోంది. మంగ్లా డ్యామ్‌లో ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను తక్కువ ధరకు అందించాలని కోరుతోంది. గోధుమ పిండి సబ్సిడీ అమలు చేయాలని డిమాండ్ చేస్తోంది. పీవోకే అసెంబ్లీలో శరణార్థుల కోసం కేటాయించిన 12 రిజర్వు స్థానాలను రద్దు చేయాలని పట్టుబడుతోంది. ఈ డిమాండ్ ప్రస్తుతం ఉద్యమానికి ప్రధాన కారణంగా మారింది.

### 12 రిజర్వు స్థానాల వివాదం

పీవోకే అసెంబ్లీలో మొత్తం 53 స్థానాలు ఉన్నాయి. అందులో 12 స్థానాలు విభజన సమయంలో పాకిస్థాన్‌కు వెళ్లిన శరణార్థుల కోసం కేటాయించారు. ఈ శరణార్థుల్లో ఎక్కువ మంది ప్రస్తుతం పాకిస్థాన్‌లోనే స్థిరపడ్డారు. అయినప్పటికీ పీవోకే రాజకీయాల్లో వారికి ఓటు హక్కు కొనసాగుతోంది. దీంతో పీవోకేలో నివసించే ప్రజల ఓట్ల విలువ తగ్గుతోందని జేఏఏసీ ఆరోపిస్తోంది. ఈ వ్యవస్థను రద్దు చేయాలని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

### హింసాత్మకంగా మారిన నిరసనలు

జూలై 27న జరగనున్న ప్రాంతీయ ఎన్నికల నేపథ్యంలో జేఏఏసీ ముజఫరాబాద్‌కు లాంగ్ మార్చ్‌కు పిలుపునిచ్చింది. దీనిని అడ్డుకునేందుకు ప్రాంతీయ ప్రభుత్వం జేఏఏసీపై ఉగ్రవాద నిరోధక చట్టం కింద నిషేధం విధించింది. పలువురు నాయకులపై బహుమతులు కూడా ప్రకటించింది. ఆ తర్వాత ముజఫరాబాద్, రావలాకోట్, మీర్‌పూర్ ప్రాంతాల్లో భారీ ఘర్షణలు జరిగాయి. కాల్పుల్లో పలువురు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేయడంతో పాటు అదనపు బలగాలను మోహరించారు.

### భారత్ స్పందన

పీవోకేలో జరుగుతున్న ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడి ప్రజలపై పాకిస్థాన్ ప్రభుత్వం అణచివేతకు పాల్పడుతోందని విదేశాంగ శాఖ ఆరోపించింది. మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీ చేయాలని కోరింది. మరోవైపు పాకిస్థాన్ మాత్రం భారత్ చేస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండించింది. ఇదే సమయంలో అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు కూడా పీవోకేలో పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశాయి. బ్రిటన్ పార్లమెంట్ సభ్యులు కూడా కమ్యూనికేషన్ ఆంక్షలు, అరెస్టులు, పెరుగుతున్న ఉద్రిక్తతలపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రస్తుతం పీవోకేలో పరిస్థితి అత్యంత ఉద్రిక్తంగా కొనసాగుతోంది.

# తిరిగొస్తే విచారణ తప్పదు

- వచ్చిన వెంటనే విచారణ షురూ
- మాజీ ప్రధాని హసీనాకు బంగ్లా షాక్

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఈ ఏడాది చివర్లో స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. 2024లో ప్రభుత్వం కూలిన తర్వాత భారత్‌లో ఉంటున్న ఆమె, అవామీ లీగ్‌ను మళ్లీ బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఢాకాకు చేరాలని భావిస్తున్నట్లు సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే హసీనా రాకను బంగ్లాదేశ్ ప్రభుత్వం స్వాగతించినప్పటికీ, చట్టం ముందు హాజరై విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. విద్యార్థుల ఉద్యమాల అణచివేతకు సంబంధించిన మానవత్వానికి వ్యతిరేక నేరాల కేసులో నమోదైన ఉరిశిక్ష అంశం ఇప్పుడు దేశ రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.

### ఉరిశిక్ష కేసు.. భారత్ వైఖరిలో మార్పులేదు

ప్రత్యేక ట్రైబ్యునల్ విచారణ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని, అవసరమైతే ప్రపంచం మొత్తం వీక్షించేలా వీడియో ప్రసారం కూడా నిర్వహించవచ్చని బంగ్లాదేశ్ అధికారులు తెలిపారు. గత తీర్పును సమీక్షించి మార్పులు చేసే అవకాశం న్యాయపరంగా ఉందని, నిర్దోషిగా ప్రకటించే అవకాశాన్ని కూడా కొట్టిపారేయలేమన్నారు. 2025లో గైర్హాజరీలోనే హసీనాకు ఉరిశిక్ష విధించగా, ఆమె ఆ తీర్పును రాజకీయ ప్రేరేపిత చర్యగా అభివర్ణించారు.

# ప్రపంచకప్ లక్ష్యం



- రోహిత్‌కు ఫ్రీ హ్యాండ్
- గంభీర్ మాస్టర్ ప్లాన్!

2027 వన్డే ప్రపంచకప్‌పై చర్చలు జోరుగా సాగుతున్న వేళ భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కెప్టెన్ రోహిత్ శర్మ తన సహజ శైలిలోనే ఆడాలని స్పష్టంగా సూచించినట్లు తెలుస్తోంది. భవిష్యత్తుపై వస్తున్న ఊహాగానాలు పట్టించుకోవద్దని, మైదానంలో స్వేచ్ఛగా తన ఆటను ఆస్వాదించాలని గంభీర్ చెప్పినట్లు జట్టు వర్గాలు వెల్లడించాయి.

**• ఒత్తిడి వద్దన్న టీమ్ మేనేజ్‌మెంట్**

ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో రోహిత్ కేవలం 11 పరుగులకే అవుటయ్యాడు. ఈ ప్రదర్శన తర్వాత విమర్శలు పెరిగినా జట్టు యాజమాన్యం మాత్రం అతడిపై పూర్తి విశ్వాసం ఉంచినట్లు సమాచారం. నిరంతరం విశ్లేషణలు, విమర్శలు ఎదురైతే ఆటపై ప్రభావం పడుతుందని భావిస్తోంది. ప్రశాంతమైన మానసిక స్థితిలో ఉంటే రోహిత్ మ్యాచ్ గమనాన్ని ఒక్కసారిగా మార్చగలడని కోచ్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**• అనుభవానికే పెద్దపీట**

తెల్లబంతి క్రికెట్‌లో భారత జట్టుకు రోహిత్ ఎన్నో విజయాలు అందించిన ఆటగాడని జట్టు వర్గాలు గుర్తుచేస్తున్నాయి. అలాంటి ఆటగాడికి స్వేచ్ఛ ఇస్తేనే అత్యుత్తమ ప్రదర్శన వస్తుందని అభిప్రాయపడుతున్నాయి. ప్రతి ఇన్నింగ్స్‌ను అతిగా విశ్లేషించడం కంటే అతని అనుభవంపై నమ్మకం ఉంచడం జట్టుకు ఉపయోగకరమని భావిస్తున్నట్లు సమాచారం. రోహిత్ సహజ దూకుడు కొనసాగితే ప్రత్యర్థులపై మరింత ప్రభావం చూపగలడని విశ్వసిస్తున్నారు.

**• 2027 ప్రపంచకప్‌పై ఊహాగానాలు**

2027 ప్రపంచకప్ నాటికి రోహిత్ శర్మ వయసు 41 సంవత్సరాలు ఉంటుంది. దీంతో అతని భవిష్యత్తుపై ఇప్పటికే అనేక కథనాలు వస్తున్నాయి. సీనియర్ ఆటగాళ్లకు బదులుగా యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వొచ్చనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే ప్రస్తుతం అలాంటి నిర్ణయాలపై ఎలాంటి చర్చ లేదని జట్టు వర్గాలు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

**• ప్రస్తుతం లక్ష్యం ఒక్కటే**

రోహిత్ భవిష్యత్తుపై ఇప్పుడే నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదని జట్టు యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్‌ల్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంపైనే పూర్తి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రోహిత్ మానసికంగా ప్రశాంతంగా ఉంటే అతని నుంచి అత్యుత్తమ ఆట వస్తుందని గంభీర్ నమ్ముతున్నట్లు సమాచారం. అందుకే ఫలితాల ఒత్తిడి లేకుండా పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలనే వ్యూహాన్ని అమలు చేస్తున్నారని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం భారత జట్టు దృష్టి పూర్తిగా ఇంగ్లండ్ సిరీస్‌పైనే కేంద్రీకృతమై ఉంది.

# ఐసీసీ సంచలన నిర్ణయం

- వన్డే, టీ20లో కొత్త నిబంధనలు
- మ్యాచ్‌లకు మరింత ఉత్కంఠ
- మారుతున్న ప్రపంచకప్ ఫార్మాట్



అంతర్జాతీయ క్రికెట్ మండలి... ఐసీసీ వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్ టోర్నీల ఫార్మాట్లలో భారీ మార్పులను ప్రకటించింది. స్కాట్లాండ్‌లోని ఎడిన్‌బర్గ్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ఈ నిర్ణయాలకు ఆమోదం లభించింది. పోటీ స్థాయిని పెంచడం, ప్రతి మ్యాచ్‌కు మరింత ప్రాధాన్యం కల్పించడం, అభిమానులకు ఉత్కంఠభరిత అనుభవం అందించడమే లక్ష్యమని ఐసీసీ వెల్లడించింది.


**వన్డే ప్రపంచకప్‌కు మూడు దశలు**

14 జట్లతోనే వన్డే ప్రపంచకప్ కొనసాగనుంది. అయితే టోర్నీ నిర్వహణ విధానంలో కీలక మార్పు తీసుకొచ్చారు. మొదటి దశలో ర్యాంకింగ్స్‌లో చివరి మూడు స్థానాల్లో ఉన్న జట్లు 'సూపర్ సిరీస్' ఆడతాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన ఒక్క జట్టు మాత్రమే ప్రధాన దశకు అర్హత సాధిస్తుంది. రెండో దశలో 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మొత్తం 30 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ప్రతి గ్రూప్‌లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు, అదనంగా మెరుగైన ప్రదర్శన చేసిన మరో జట్టు కలిసి 'సూపర్ 7' దశకు చేరుకుంటాయి.

**'సూపర్-7'తో సెమీస్ రేసు**

కొత్తగా ప్రవేశపెట్టిన 'సూపర్ 7' దశలో ఏడు జట్లు రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడతాయి. ఈ దశలో ప్రతి మ్యాచ్ కీలకంగా మారనుంది. పాయింట్ల పట్టికలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. లీగ్ దశ నుంచే ప్రతి మ్యాచ్‌కు అధిక ప్రాధాన్యం లభించేలా ఈ ఫార్మాట్ రూపొందించినట్లు ఐసీసీ తెలిపింది.

# బాయ్‌కాట్ అర్జెంటీనా




- ఫిఫాపై పక్షపాత ఆరోపణలు
- 75 లక్షల సంతకాల సేకరణ
- ఆన్‌లైన్ పిటిషన్ కలకలం
- మెస్సీ జట్టుపై తీవ్ర విమర్శలు

2026 ఫిఫా ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాపై ప్రపంచవ్యాప్తంగా వివాదం చెలరేగింది. అర్జెంటీనాను టోర్నమెంట్ నుంచి వెంటనే బహిష్కరించాలని కోరుతూ ఆన్‌లైన్‌లో భారీ పిటిషన్ ప్రారంభమైంది. ఇప్పటికే 75 లక్షల మందికిపైగా ఈ పిటిషన్‌కు మద్దతు తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం ప్రపంచ ఫుట్‌బాల్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇంగ్లండ్‌తో సెమీఫైనల్‌కు ముందు ఈ వివాదం మరింత వేడెక్కింది. 'అర్జెంటీనా అవుట్' పేరుతో సాగుతున్న ఈ ప్రచారంలో ఫిఫా, మ్యాచ్ రిఫరీలు అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు చేశారు. విజేతను ముందే నిర్ణయించినట్లుగా వ్యవహరిస్తున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# గోల్డెన్ బూట్ పోరు..

**మెస్సీకి ఎంబాప్పే గట్టి సవాల్!**




2026 ఫిఫా ప్రపంచకప్‌లో గోల్డెన్ బూట్ అవార్డు కోసం లియోనెల్ మెస్సీ, కిలియన్ ఎంబాప్పే మధ్య హోరాహోరీ పోటీ కొనసాగుతోంది. ప్రస్తుతం ఇద్దరూ ఎనిమిది గోల్స్‌తో సమంగా ఉన్నప్పటికీ, మూడు అసిస్టులతో ఎంబాప్పే స్వల్ప ఆధిక్యంలో ఉన్నాడు. ఫ్రాన్స్ ఫైనల్ అవకాశాన్ని కోల్పోయినా మూడో స్థానం మ్యాచ్‌లో అతడికి మరో అవకాశం ఉంది. మరోవైపు ఇంగ్లండ్‌తో జరిగే సెమీఫైనల్‌లో మెస్సీ గోల్ లేదా అసిస్టు నమోదు చేస్తే రేసులో ముందంజ వేయొచ్చు. అర్జెంటీనా ఫైనల్‌కు చేరితే అదనపు మ్యాచ్ కూడా మెస్సీకి కలిసి వచ్చే అవకాశం ఉంది. దీంతో గోల్డెన్ బూట్ విజేత ఎవరనే ఉత్కంఠ చివరి మ్యాచ్‌ల వరకు కొనసాగనుంది. ప్రపంచకప్ ట్రోఫీతో పాటు ఈ వ్యక్తిగత పురస్కారం కోసం జరిగే పోరు కూడా అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచుతోంది.



# అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ సినిమా చేయబోతున్నారనే వార్తలు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుపై అధికారిక ప్రకటన రాకపోయినా, తాజాగా బసిల్ జోసెఫ్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ వార్తలకు మరింత బలం చేకూర్చింది. బసిల్ జోసెఫ్ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఐకాన్ అని రాసి ఉన్న క్యాప్ ఫొటోను షేర్ చేశారు. ఈ ఒక్క పోస్టే ప్రస్తుతం టాలీవుడ్, మాలీవుడ్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'ఐకాన' అనేది అల్లు అర్జున్‌కు అభిమానులు పెట్టిన బిరుదు కావడంతో, ఈ పోస్ట్ ఆయనతో చేయబోయే సినిమాపై పరోక్షంగా ఇచ్చిన హింట్ అని నెటిజన్లు భావిస్తున్నారు. అల్లు అర్జున్, బసిల్ జోసెఫ్ కలిసి సినిమా చేయనున్నారనే ప్రచారం చాలా రోజులుగా సాగుతోంది. ఇటీవల అల్లు శిరీష్ వివాహ వేడుకలో బసిల్ జోసెఫ్ పాల్గొనడం కూడా ఈ ఊహాగానాలకు మరింత బలం ఇచ్చింది. ఇద్దరి మధ్య కథా చర్చలు ఇప్పటికే జరిగినట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ప్రాజెక్టును ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 'మిన్నల్ మురళి'తో సూపర్ హీరో జానర్‌లో తన సత్తా చాటిన బసిల్ జోసెఫ్, 'శక్తిమాన' కథను అల్లు అర్జున్‌తో తెరకెక్కించ బోతున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే ఆ వార్తలను దర్శకుడు ఇప్పటికే ఖండించారు. బన్నీతో చేయబోయేది పూర్తిగా కొత్త కథేనని స్పష్టం చేశారు. కథ వివరాలను మాత్రం గోప్యంగా ఉంచుతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను అల్లు కుటుంబానికి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ నిర్మించే అవకాశాలు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అధికారిక ప్రకటన వచ్చే వరకు దీనిపై పూర్తి స్పష్టత రానప్పటికీ, ప్రాజెక్ట్ దాదాపు ఖరారైనట్లే ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'రాకా' షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ సినిమా పూర్తయ్యాక దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో మరో భారీ ప్రాజెక్ట్ చేయనున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాతే బసిల్ జోసెఫ్ దర్శకత్వంలో సినిమా ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సమాచారం ప్రకారం, అట్లీ సినిమా బన్నీ కెరీర్‌లో 22వ చిత్రం కాగా, లోకేష్ మూవీ 23వ చిత్రంగా రానుంది. బసిల్ జోసెఫ్ ప్రాజెక్ట్‌ను అల్లు అర్జున్ తన 25వ చిత్రంగా ప్లాన్ చేస్తున్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.






# ప్రభాస్ పేరు వింటే అదే గుర్తుకొస్తుంది

## హీరోయిన్ పూజా హెగ్డే ఆసక్తికర వ్యాఖ్య

స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తాజాగా ప్రభాస్ గురించి చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్‌తో కలిసి రాధేశ్యామ్ సినిమాలో నటించిన రోజులను గుర్తు చేసుకుంటూ ప్రభాస్ వ్యక్తిత్వం, ఆయన ఆతిథ్యం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల పూజా ఓ మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ప్రభాస్ పేరు చెప్పగానే నాకు ముందుగా గుర్తొచ్చేది భోజనమే అని ఆయన భోజనాన్ని దొంగిలించాలనిపిస్తుందని అన్నారు. రాధేశ్యామ్ షూటింగ్ సమయంలో ఆయన పంపించే ఫుడ్ డబ్బా కోసం అందరం ఎదురు చూసేవారని.. నాకు కూడా ప్రతిరోజూ ఎంతో రుచికరమైన వంటకాలు పంపించేవారు' అని చెప్పారు. ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'రాధేశ్యామ్ షూటింగ్‌కు సంబంధించిన ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయి. కానీ వాటిలో నాకు ఎక్కువగా గుర్తుండిపోయింది ప్రభాస్ పంపించే భోజనమే. ఆయన పంపించే డబ్బా ఎప్పుడూ ప్రత్యేకంగా ఉండేది. ఎంతో ప్రేమగా అందరికీ ఆహారం పంపించేవారు. నాకు కూడా చాలా రకాల వంటకాలు తినిపించారు. ఆ ఆతిథ్యాన్ని ఎప్పటికీ మర్చిపోలేను' అని తెలిపారు. ఇదిలాఉంటే.. ప్రభాస్ షూటింగ్ సెట్స్‌లో తన సమచర నటులు, సాంకేతిక నిపుణులకు ఇంటి భోజనం పంపించడం కొత్త విషయం కాదు. ఇప్పటికే సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్, శ్రద్ధా కపూర్, పృథ్వీ రాజ్ సుకుమారన్ వంటి స్టార్లు ఆయన ఆతిథ్యానికి ఫిదా అయ్యారు. ఇప్పుడు పూజా హెగ్డే కూడా అదే విషయాన్ని మరోసారి ప్రస్తావించడంతో ప్రభాస్ అభిమానులు రాజు ఎక్కడ ఉన్నా రాజేరా అంటూ ఈ వ్యాఖ్యలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు.

# మధ్య తరగతి జీవితాల కష్టాలే..మిస్టర్ మిడిల్ క్లాస్




ఎంత ధనవంతులైనా ఏదో ఒక సందర్భంలో మధ్య తరగతి జీవితాన్ని అనుభవించినవారే. ఆ జీవితాల వెనకుండే కష్టాల్ని వినోదాత్మకంగా తెరపైకి తీసుకు రావడం ఓ గొప్ప కళ అన్నారు నటుడు శ్రీకాంత్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. లయ కథానాయిక. జి.నాగేశ్వర్ రెడ్డి దర్శకుడు. జీకే, సీఎన్ నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుక జరిగింది. సినీ ప్రముఖులు వి.వి.వినాయక్, దశరథ్, కోన వెంకట్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకని ఉద్దేశించి శ్రీకాంత్ మాట్లాడుతూ 'వేంకటేశ్వర స్వామి పాత్ర లేకపోతే ఈ సినిమానే లేదు. అలాంటి గొప్ప పాత్రని రాజేంద్రప్రసాద్ చేశారు. ఈ సినిమా ప్రయాణం నా పాత రోజుల్ని గుర్తు చేసింది' అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 'ఇలాంటి గొప్ప పాత్ర చేసే అవకాశం రావడం నా అదృష్టం. శ్రీకాంత్‌తో 'క్షేమంగా వెళ్లి లాభంగా రండి' మొదలుకొని పలు విజయవంతమైన సినిమాలు చేశా' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'శ్రీకాంత్‌తో సినిమా చేయడం నాకు ఎప్పుడూ హాయిగా ఉంటుంది. రాజేంద్రప్రసాద్ ఈ సినిమాకి వెన్నెముకలా నిలిచారు' అన్నారు. ఈ కార్యక్రమంలో నటులు అలీ, ధనరాజ్, పృథ్వీరాజ్, ఛాయాగ్రాహకుడు అంజి, సంగీత దర్శకుడు సాయికార్తీక్‌తో పాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

This newspaper is Owned and Published by KANTIPUDI RAVENDRA from H. NO. 319, 2ND FLOOR, BHAGATHSINGH NAGAR, PHASE 1, SARDAR PATEL NAGAR, NEAR SRADHA SCHOOL, VENKATESWARA SWAMY TEMPLE KPHB, KUKATPALLY, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500072. Editor: KANTIPUDI RAVENDRA, Printed by BANDLA SAIBABU from PLOT NO. A-22/1, ROAD NO. 14, INDUSTRIAL PARK, NACHARAM, HYDERABAD, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500076. PRGI REGD No.: TGTEL/26/A4986. Phone: 9392666319. Email ID: prabhathakiranam@gmail.com.
Corporate Office: HIG 79, VNR RESIDANCY ,VENKATARAMANA COLONY, KUKATPALLY ,HYDERABAD, 500085